ప్రజాశక్తి
బుధవారం 29 నవంబర్ 2023
8 పేజీలు
విశాఖపట్నం
అనకాపల్లి

ఎంపీ సమీక్షకు

ప్రభుత్వ శాఖాధిపతుల గైర్హాజరు

- ఎపి టూరిజం నుంచి రిసెప్షనిస్టు హాజరు
- నివ్వెరపోయిన పార్లమెంట్ సభ్యురాలు, దిశా కమిటీ ఛైర్‌పర్సన్ గొట్టేటి మాధవి

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో
విశాఖలో పాలనాధికారుల తీరును చూసి అరకు పార్లమెంట్ సభ్యులు, దిశా కమిటీ ఛైర్‌పర్సన్ గొట్టేటి మాధవి తీవ్ర ఆవేదనకు గురయ్యారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తొలిసారి నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమీక్ష (దిశా)కు ఆమె ఛైర్‌పర్సన్ హోదాలో హాజరయ్యారు. ఆదిలోనే హంసపాదు అన్న చందాన పలు శాఖల అధికారుల గైర్హాజరు ఆమెలో ఆగ్రహాన్ని రప్పించింది. శాఖల వారీగా ఆమె సమీక్ష ప్రారంభిస్తూ ఎపి టూరిజం శాఖ ప్రగతి నివేదిక తెలియజేయాలని పిలవగా ఆ డిపార్టుమెంట్‌లో పనిచేస్తున్న రిసెప్షనిస్టు నిల్చొన్నారు. 'ఇదేమిటి.. రిసెప్షనిస్టు రావడమేమిటి?' అంటూ ఆమె నివ్వెర పోయారు. టూరిజం శాఖలో ఏం జరుగుతుందో చెప్పాలని కోరగా ఆయన నీళ్ల నమిలారు. దీంతో ఆమె అధికారులేమయ్యారు ? అని ప్రశ్నించగా వేరే సమావేశానికి జెడి వెళ్లారని బదులిచ్చారు. ఆ తర్వాత స్కిల్ డవలప్‌మెంట్ అధికారులున్నారా ? అని ఆమె అడగ్గా ఎవ్వరూ సమావేశంలో కానరాలేదు. మూడు నెలలకోసారి జరిగే సమావేశానికి రాకపోతే ఎలా అంటూ ఆమె విస్మయానికి లోనయ్యారు. అజెండా వారం రోజుల క్రితం ఇచ్చినా కనీసం నోట్స్ కూడా పంపలేదని సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా పరిషత్ సిఇఒ పోలినాయుడు మండిపడ్డారు.

అధికారుల గైర్హాజరుపై ప్రశ్నిస్తున్న ఎంపీ మాధవి

ఆ తర్వాత వరసగా అటవీ శాఖ, ఐసిడిఎస్, జిల్లా పంచాయతీ కార్యాలయం, గనులశాఖ, హౌసింగ్, జివిఎంసి ఇంజినీరింగు పనులు, గ్రామీణ నీటి సరఫరా విభాగం, ఎపిఇపిడిసిఎల్, విద్య, డిఆర్‌డిఎ, స్వయం సహాయక సంఘాలు, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ, డ్వామా, జిల్లా పౌర సరఫరాల శాఖ, చీఫ్ ప్లానింగ్ విభాగం మిగతా 2లో..

నగేష్ కుటుంబానికి

రూ.50 లక్షలు పరిహారం చెల్లించాలి

- జూ పార్కులో కార్మిక చట్టాలు అమలు చేయాలి
- సిపిఎం విశాఖ జిల్లా కమిటీ డిమాండ్

ప్రజాశక్తి - కలెక్టరేట్ : విశాఖ జంతుప్రదర్శన శాలలో ఎలుగుబంటి దాడిలో మృతి చెందిన బాణపురం నగేష్ బాబు కుటుంబానికి రూ.50 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని, వారి కుటుంబంలో ఒకరికి పర్మినెంట్ ఉపాధి కల్పించాలని, జూ పార్కులో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ కార్మికులకు కార్మిక చట్టాలు అమలు చేయాలని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గు నాయుడు, సిపిఎం ఫ్లోర్ లీడర్ డాక్టర్ బి.గంగారావు డిమాండ్ చేశారు. మంగళవారం ఈ మేరకు రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌కు, విశాఖ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జునలకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలుగుబంటి దాడిలో మరణించిన వ్యక్తి కుటుంబాన్ని ఆదుకోవడానికి తక్షణమే జోక్యం చేసుకుని సంపూర్ణ న్యాయం చేయాలని కోరారు. విశాఖలోని జూ పార్కులో పలు పనుల్లో సుమారు మిగతా 2లో..

కచ్చితమైన ఓటర్ల జాబితా అవసరం

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ఎన్నికల కమిషన్ ఆదేశాలను అనుసరిస్తూ అత్యంత కచ్చితమైన వివరాలతో కూడిన ఓటర్ల జాబితాను రూపొందించాలని, చిన్నపాటి తప్పుకూడా దొర్లకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, విశాఖపట్టణం జిల్లా ఓటర్ల జాబితా పరిశీలకులు జె.శ్యామలరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ - 2024లో భాగంగా ఆయన మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జునతో కలిసి ఇఆర్‌ఒలు, ఎఇఆర్‌ఒలతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై సుదీర్ఘంగా చర్చించారు. ఇప్పటి వరకూ తీసుకున్న చర్యల గురించి ఆరా తీశారు. భవిష్యత్తులో అనుసరించాల్సిన విధానాలపై మార్గదర్శకాలు జారీ చేశారు. సమావేశంలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా జిల్లాలో అమలు చేసిన విధానాలు, సాధించిన ఫలితాల గురించి జిల్లా కలెక్టర్ డాక్టర్ మల్లికార్జున వివరించారు. యువ ఓటర్ల చేరిక, డెడ్ ఓటర్ల తొలగింపు తదితర అంశాలను ప్రస్తావించారు. సమావేశంలో డిఆర్‌ఒ కె.మోహన్ కుమార్, ఆర్‌డిఒలు హుస్సేన్ సాహెబ్, భాస్కరరెడ్డి పాల్గొన్నారు.

జీషాన్ హోటల్‌పై ఆకస్మిక దాడి

వార్త 4లో..

జిఐఎస్ సబ్ స్టేషన్‌తో జిల్లా మరింత అభివృద్ధి

వార్త 5లో..

గిట్టుబాటు కాని మిరప

వార్త 8లో..

ఆరంభం అదుర్స్

నేవీ డే రిహార్సల్స్‌లో భాగంగా మంగళవారం విశాఖ తీరంలో నిర్వహించిన డెమో విన్యాసాలు అందరినీ అలరించాయి. యుద్ధ వాతావరణం కళ్లముందు కదలాడింది. నేవీ హెలీకాప్టర్లు, యుద్ధ విమానాలు, నౌకల విన్యాసాలను చూసి వీక్షకులు సంభ్రమాశ్చర్యాలకు లోనయ్యారు.



మొదటి పేజీ తరువాయి..

ప్రభుత్వ శాఖాధిపతుల గైర్హాజరు

తదితర అన్నింటిపైనా సమీక్ష చేశారు. ఈలోగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున సమావేశంలో జాయిన్ అయ్యారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను జిల్లాలో పక్కాగా అమలు చేయాలని సంబంధిత శాఖలకు కోరారు. కేంద్రానికి అనుబంధంగా ఎపిలో ప్రాజెక్టులు, ప్రతిపాదనలు, ప్రగతి అంశాల సమీక్ష ఈ సమావేశంలో చర్చ జరుగుతుందని, వచ్చే సమావేశానికి ఎటిఆర్ నివేదికలతో రావాలని సూచించారు. ఎపి టూరిజం అధికారి రాలేదనగానే కలెక్టర్ స్పందిస్తూ విభాగాల అధిపతులు మాత్రమే హాజరు కావాలని స్పష్టం చేశారు. రీజనల్ డైరెక్టర్‌కు ముందే సమాచారం ఉందని, అనుమతి ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు.

రూ.50 లక్షలు పరిహారం చెల్లించాలి

88 మంది కార్మికులు రెండు నుంచి 20 సంవత్సరాలు విధులు నిర్వర్తిస్తున్నారన్నారు. పర్మినెంట్ ఉద్యోగులు చేసే పనులు చేస్తున్నా వీరిని అవుట్‌సోర్సింగ్ కార్మికులుగానే పరిగణిస్తున్నారన్నారు. వీరిని విశాఖ జూ అధికారులు శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో ఎలుగుబంట్లు, ఏనుగులు, అమలాపురంలో మొసలి తదితర క్రూరమృగాలను పట్టుకునేందుకు కూడా వినియోగిస్తున్నారన్నారు. అందుకు రేయింబవళ్ళు ఎన్ని రోజులైనా కార్మికులు ఆ ప్రాంతాల్లోనే ఉండాల్సి వస్తోందన్నారు. అందుకు అదనంగా ఓవర్ టైంగానీ, అదనపు జీతంగానీ ఇవ్వడం లేదని తెలిపారు. అత్యంత నైపుణ్యంగల పనులు చేసే ఈ కార్మికులకు స్కిల్డ్ జీతాలు ఇవ్వకుండా అన్‌స్కిల్డ్ వేతనం నెలకు రూ.14,273 మాత్రమే చెల్లిస్తున్నారని తెలిపారు. తిరుపతి జూలో ఇదే పనులు చేస్తున్న కార్మికులకు నెలకు రూ.18,534 చెల్లిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. ఇప్పటికైనా ఇక్కడి కార్మికుల సమస్యలను పరిష్కరించి రెగ్యులరైజ్ చేయాలని కోరారు. మంత్రిని, కలెక్టర్‌ను కలిసిన వారిలో సిఐటియు నాయకులు పి.శంకరరావు, ఆర్.లక్ష్మణమూర్తి తదితరులు ఉన్నారు.

న్యాయం చేయాలి : సిఐటియు

ఆరిలోవ : నగేష్ మృతిపై సమగ్ర న్యాయ విచారణ జరిపించి, మృతుని కుటుంబానికి రూ.50 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ డిమాండ్ చేశారు. జూలో పర్యాటకులకు, కార్మికులకు రక్షణ కల్పించాలని కోరారు.

కంప్యూటర్ అందజేసిన ప్రతినిధులు

విసిసికి కంప్యూటర్ వితరణ

ప్రజాశక్తి - కలెక్టరేట్ : అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో ఉన్న వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్‌కు ఇన్నర్ వీల్ డిస్ట్రిక్ట్ 3020, ఇన్నర్ వీల్ క్లబ్ విశాఖపట్నం వారు మంగళవారం కంప్యూటర్‌ను విరాళంగా అందజేశారు. అదే క్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ డిస్ట్రిక్ట్ క్లబ్ చైర్మన్ శ్రీదేవి అల్లూరి విజ్ఞాన కేంద్రంలో వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంప్యూటర్ బాలలకు మరిన్ని కార్యక్రమాలు చేపట్టడానికి ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ విశాఖపట్నం ప్రెసిడెంట్ బిమ్మి భాల, సెక్రటరీ జి.విజయలక్ష్మి, జిల్లా మాజీ చైర్మన్ కస్తూరిరెడ్డి, క్లబ్ కమ్యూనిటీ సర్వీస్ డైరెక్టర్ డాక్టర్ అనుపమ, కోశాధికారి రమాదేవి, ఉపాధ్యక్షులు రమా విద్యాసాగర్, కోశాధికారి విభా అగర్వాల్, ఇంటర్నేషనల్ సర్వీసు ఆఫీసర్ క్లబ్ ఐఎస్ఓ ఎం.లక్ష్మి, ఎడిటర్ శ్యామల పాల్గొన్నారు. విసిసి జోన్ నాయకులు ఎ.మణి ఇన్నర్ వీల్ క్లబ్‌కి ధన్యవాదాలు తెలిపారు. విసిసి నుంచి కల్యాణి, భవాని, కనకారావు, సరోజిని, నాగమణి పాల్గొన్నారు.

ముగిసిన విశాఖ కిడ్స్ ఫ్యాషన్ ఆడిషన్స్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విజెఆర్ ఎంటర్‌ప్రైజెస్ సంస్థ ఆధ్వర్యంలో కొత్తపల్లి జ్యోతి కుమారుడు రంజీవ్ స్మారకార్థం విశాఖలో నిర్వహించిన విశాఖ కిడ్స్ ఫ్యాషన్, టాలెంట్ షో ఆడిషన్స్ మంగళవారంతో ముగిసాయి. ఈ సందర్భంగా విజెఆర్ సంస్థ అధినేత, గ్లోబల్ మిసెస్ ఆంధ్రప్రదేశ్, ఇండియా ఇంటర్నేషనల్ 2023, క్వీన్ ఆఫ్ ఇండియా విన్నర్ జ్యోతి మాట్లాడుతూ 14 ఏళ్లలోపు పిల్లలకు ఆడిషన్స్ నిర్వహించామని, ఆఫ్ లైన్ విధానంలో 120 మంది, ఆన్‌లైన్ విధానంలో 70 మంది ఈ ఆడిషన్స్‌లో పాల్గొని విజయవంతం చేశారని తెలిపారు. చిన్నారుల్లో ప్రతిభను వెలికి తీయడం కోసం ఈ ఈవెంట్ తలపెట్టామన్నారు. 2 - 14 ఏళ్లలోపు వారు పాల్గొన్నారని తెలిపారు. అర్హత పొందిన వారు వచ్చే నెలలో నిర్వహించే ఫైనల్‌లో పాల్గొంటారని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు హైదరాబాద్‌లో తరుచు నిర్వహిస్తుంటారని, శరవేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖలో పిల్లల్లోని కళాకారులను, వారిలో కళా నైపుణ్యాన్ని, కిడ్స్ ప్రతిభను తెలుసుకోవడానికి ఇవి దోహదం చేస్తాయని అన్నారు. ఇక్కడ విజేతలుగా నిలిచినవారు ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి కిడ్స్ ఫ్యాషన్, టాలెంట్‌షోలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రాతినిధ్యం వహిస్తారని ఆమె తెలిపారు. ఈ పోటీలలో పాల్గొన్న అందరికి వస్త్రాలంకరణ, ఫోటోషూట్‌లతో పాటు విజేతలకు ట్రోఫీ, సర్టిఫికెట్లు, బహుమతులు అందజేస్తామన్నారు. ఇంకా విశాఖ కిడ్స్ ఫ్యాషన్, టాలెంట్ షోలో పాల్గొనాలనుకునేవారు డిసెంబర్ 15లోపు తమను 7386153282 ఫోన్ నెంబరులో లేదా anc.web2024@Gmail.com లో సంప్రదించాలని కోరారు.

బాల్య వివాహాల నిర్మూలనకు సమిష్టి కృషి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో బాల్య వివాహాలను నిర్మూలిస్తామని రెవెన్యూ డివిజనల్ అధికారి హుస్సేన్ సాహెబ్ అన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆయన అధ్యక్షతన స్త్రీ, శిశుసంక్షేమ శాఖ, జిల్లా బాలల సంరక్షణ విభాగం, రెవెన్యూ, పోలీసు, విద్యా శాఖ, వార్డు సచివాలయ మహిళా సంరక్షణ కార్యదర్శులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అన్ని జిల్లాల్లో బాల్య వివాహాల నిలుపుదలకు విశేష ప్రణాళికలతో అడుగులు వేస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ జిఒలు 31, 39 సచివాలయాల మహిళా సంరక్షణ కార్యదర్శులకు శక్తివంతమైన అస్త్రాలు వంటివన్నారు.

వార్డు వాలంటీర్లను సమన్వయ పరుస్తూ బాల్య వివాహాలు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. చట్టాలు, శిక్షలు, అపరాధ రుసుములు, వివాహాలు జరిగితే తలెత్తే అన్ని రకాల అనారోగ్య సమస్యలపై అవగాహన కల్పిస్తూ ప్రచారాన్ని ఉధృతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డి.వెంకటేశ్వరి, జిల్లా బాలల సంక్షేమ సమితి అధ్యక్షురాలు ఎంఆర్ఎల్.రాధ, జిల్లా బాల్య సంరక్షణాధికారి బిహెచ్.లక్ష్మి, డిఎల్‌డిఒ కో-ఆర్డినేటర్ ఎం.ప్రసాద్, వివిధ మండలాల విద్యాశాఖాధికారులు, దిశ పోలీసు అధికారి కాంతారావు, సిడిపిఒ శ్రీలత, పిఒఐ సిఎం.రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాల్య వివాహాల నిలుపుదలలో ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల పాత్రపై రూపొందించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు.

సమీక్షా సమావేశంలో పాల్గొన్న పలు శాఖల అధికారులు

ఓలా, ఉబర్ డ్రైవర్ల సమస్యలపై వినతి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : విశాఖ నగరంలో ఉన్న సుమారు ఆరు వేల మంది క్యాబ్ డ్రైవర్లు ఓలా, ఉబర్ ఆన్ లైన్ యాప్‌లతో అటాచ్ అయి ఉన్నారని, వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర రవాణా శాఖ కార్యదర్శి పిఎస్.ప్రద్యుమ్నకు విజయవాడలో క్యాబ్ డ్రైవర్స్ యూనియన్ (సిఐటియు) గౌరవ అధ్యక్షులు బి.జగన్, విశాఖ ఆటో రిక్షా కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి కె.సత్యనారాయణ మంగళవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా ఓలా, ఉబర్ యాజమాన్యాలు డ్రైవర్ల సమస్యలపై స్పందించడం లేదన్నారు. జిల్లా కలెక్టర్, డిటిసి, లేబర్ కమిషనర్లకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయిందన్నారు. మరోవైపు డ్రైవర్లను మానసికంగా, ఆర్థికంగా ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ రవాణా రంగంగా జోక్యం చేసుకోవాలని కోరారు.

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

సాంకేతిక విద్య అవసరం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఆంధ్ర విశ్వ కళాపరిషత్ తెలుగు విభాగం రెండో సంవత్సర స్నాతకోత్తర విద్యార్థులు ఎంఎ తెలుగు మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థులకు ఆహ్వాన వేడుకలు నిర్వహించారు. తెలుగు శాఖాధిపతి ఆచార్య జర్రా అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆచార్య జి.యోహాన్ బాబు మాట్లాడుతూ సాంకేతిక విద్య నేడు ప్రతి ఒక్కరికి అవసరమన్నారు. ఆహ్వాన వేడుకలలో భాగంగా జరిగిన ఆటలపోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆచార్య వెలమల సిమ్మన్న, ఆచార్య అయ్యగారి సీతారత్నం, డాక్టర్ అన్నంశెట్టి ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

1 నుంచి సాయంకాల పాఠశాల

ప్రజాశక్తి - కలెక్టరేట్ : మురికివాడల్లోని బడి ఈడు పిల్లలకు, చదువు మధ్యలో ఆపేసిన పేద బాలలకు విద్యను ఉచితంగా అందించే ఉద్దేశంతో బాల వికాస ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆసరా ఛారిటబుల్ సొసైటి సహకారంతో బీచ్ రోడ్డులోని ఫిషింగ్ హార్బర్ దరి తమ పాఠశాల ప్రాంగణంలో సాయంకాల పాఠశాలను డిసెంబర్ 1 నుంచి నిర్వహించనున్నట్లు ఫౌండేషన్ కార్యదర్శి నరవ ప్రకాశరావు తెలిపారు. పూర్తి వివరాలకు 9032477463 నెంబరులో సంప్రదించాలని కోరారు.

డ్రైవర్ల పాత్ర కీలకం

ప్రజాశక్తి - కలెక్టరేట్ : రహదారి భద్రత విషయంలో భారీ వాహనాలతో సహా అన్ని రకాల వాహనాల డ్రైవర్లు ఎంతో జాగ్రత్తగా వ్యవహరించాలని గాజువాక లాండ్ ఆర్డర్ సిఐ ఎల్.భాస్కరరావు అన్నారు. మంగళవారం పోర్ట్ ఎగ్జిమ్ పార్క్ ఏరియాలో విశాఖపట్నం లారీ ఆపరేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పార్కింగ్ స్టాండ్‌లో అసోసియేషన్ ఆధ్వర్యంలో రహదారి భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT : BHEEMUNIPATNAM
I.A.1367/2023 in O.S.272/2020

Between:
Matta Venkata Gopalakrishna (died) and others ...Petitioners
And
Konada Danavamma @ Danhalakshmi ...Respondent

NOTICE

To,
The Respondent:
Konada Danavamma @ Danhalakshmi,
W/o. Nookaraju, R/at D.No.20-112-3, Chengalaraopeta, China Bazar, Beside Subrahmanyam Doctor Clinic, Visakhapatnam-530001.

The above-named petitioners have filed the above interlocutory application against you under ORDER XXII RULE 9 OF CPC to set aside the abatement of above suit. The above application stands posted to **12-12-2023** at **10:30 A.M.** for your appearance before the Hon'ble Court. You are hereby informed to attend before the above Court on the said date with relevant records either yourself in person or through an Advocate duly instructed by you, failing which the matter will be decided accordingly as per the material available in your absence.

MKS ASSOCIATES
M.S. VENKATESH,
M.K. SRINIVAS & M. KAUSHIK
Advocates, Visakhapatnam.

మహారాజశ్రీ శ్రీకాకుళం ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్ట్ లో
O S NO 321 OF 2017.

Between:- కొంకి సింహాచలం --వాది
And:-
కొంకి ఆదిలక్ష్మి (died) వగైరాలు.
--ప్రతివాదులు
To, **D-3. Burji Jyothi** w/o Srinivasa Rao Hindu, aged about 28 years household duties, residing at Gantyada village Patha Gajuwaka, Visakhapatnam District,

వాది పై కోర్ట్ లో పై నెంబరు దావాను దాఖలు చేయగా సదరు దావాలో మీరు 3వ ప్రతివాది అయినందున కోర్ట్ వారు మీ యొక్క హాజరు నిమిత్తం **తే. 22-12-2023 దీ కు** పై నెంబరు దావాను వాయిదా వేసినారు. కావున పై తేది నాడు **ఉదయం 10-30 గం॥ లకు** పై కోర్ట్ వారి ఎదుట మీరు స్వయం గాని వకీలు ద్వారా గాని హాజరు అయి మీకు గల ఆక్షేపణలు తెలయపరుచు కొనవలెను. లేని యెడల మీ పరోక్షంగా తీర్మానించడమగునని ఇందుమూలముగ తెలియపరచడమైనది.

// శ్రీ కోర్ట్ వారి ఆర్డర్ మేరకు //

ఎన్.వి.శేషగిరి రావు
అడ్వకేట్, శ్రీకాకుళం,
సెల్ నెంబర్: 9440069414.

IN THE HONOURABLE COURT OF THE SENIOR CIVIL JUDGE AT SOMPETA.
I.A 211/2023 in O.S. 2/2023.

Between:- **Nandiki Devaraju Reddy**
--Petitioner/ Plaintiff
And:**Nandiki Gouramma and others**
--Respondent/Defendants
To,
R-3: Nandiki Prem Kumar, S/o. late Gopal Reddy, Hindu, aged 41 years, Business, Residing at Door No. 6-52,-13/D, Srinivasa Nagar, Road No. 6, Shramik Nagar, Gajuwaka, Visakhapatnam Town and District.

పై నెంబరు దావాలో **I.A.211/2023 IN O.S.2/2023**లో 3వ ప్రతివాది అయి ఉన్నారు. మీకు నోటీసు సర్వింగానందున పేపర్ పబ్లికేషన్ ద్వారా నోటీసు నిమిత్తం **తేది 07-12-2023న వాయిదా యున్నది.** గనుక సదరు వాయిదాకు మీరు స్వయంగా గాని లేదా అడ్వకేటు ద్వారా గాని కోర్టుకు పై **తేదీన ఉదయం 10.30** పగలు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపరుచు కొనవలెను. లేని యెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించడమగునని యిందు మూలంగా తెలియ చేయడమైనది.

(As per court order)

SUDHA SURYA RAO
B. DHARAMA RAO
ADVOCATES, SRIKAKULAM.

ప్రజాశక్తి 3
బుధవారం 29 నవంబర్ 2023

డిజిటల్ నైపుణ్యానికి ఇన్ఫోసిస్ శిక్షణ

ప్రజాశక్తి -ఆనందపురం: విద్యార్థుల్లో డిజిటల్ నైపుణ్యానికి ఇన్ఫోసిస్ స్ప్రింగ్ బోర్డ్ నిర్వహిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సర్వ శిక్ష అభియాన్ అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మండలంలోని నేలతేరు కెజిబివిలో కంప్యూటర్ ఫ్యాకల్టీకి ఇన్ఫోసిస్ స్ప్రింగ్ బోర్డ్ శిక్షణనిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థుల్లో డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించేందుకు టెక్ దిగ్గజం ఇన్ఫోసిస్ మంచి ప్రోగ్రామ్‌తో ముందుకొచ్చిందన్నారు. స్ప్రింగ్ బోర్డ్ అనే ఉచిత డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ను ప్రారంభించి, ఈ ప్రోగ్రామ్ ద్వారా 2025 నాటికి 10 మిలియన్లకు పైగా విద్యార్థుల్లో డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించాలని లక్ష్యంగా, విద్యార్థులకు కార్పొరేట్ గ్రేడ్ లెర్నింగ్ ఎక్స్‌పీరియన్స్ అందిస్తుందన్నారు.

ఒక్కసారి ఎన్‌రోల్ అయిన ప్రతి విద్యార్థి, 6 వ తరగతి నుంచి జీవితకాలం పాటు నూతన టెక్నాలజీస్‌పై శిక్షణ అందుకోవచ్చన్నారు. ఇండస్ట్రీ ఎక్స్‌పర్ట్స్ ఫ్యాకల్టీతో విద్యార్థులకు లైవ్ సెషన్స్ ఏర్పాటు చేస్తారన్నారు. పాఠశాల, కళాశాల విద్యార్థుల నుంచి ప్రొఫెషనల్స్, పెద్దల వరకు ఎవరైనా ఆసక్తి ఉన్నవారంతా స్ప్రింగ్‌బోర్డ్‌లో పాల్గొనవచ్చన్నారు. ఇన్ఫోసిస్ స్ప్రింగ్ బోర్డ్ వెబ్‌సైట్ లేదా యాప్‌లో విద్యార్థిని ఎలా నమోదు చేసుకోవాలో ఇన్ఫోసిస్ బృందం క్లుప్తంగా వివరించారు. కార్యక్రమంలో జిసిడిఒ ఖలియాబేగం, కెజిబివి ప్రత్యేక అధికారి చంద్రకళ, ఇన్ఫోసిస్ బృందం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

శిక్షణలో మాట్లాడుతున్న ఎపిసి శ్రీనివాసరావు

ఓటు నమోదుపై అవగాహన ర్యాలీ

ర్యాలీని ప్రారంభిస్తున్న ఆర్‌డిఒ భాస్కరరావు

ప్రజాశక్తి -ఆనందపురం: 18ఏళ్లునిండిన యువతీ యువకులంతా ఓటరుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని తహశీల్దార్ లోకవరపు రామారావు కోరారు. మంగళవారం ఓటర్ జాబితాపై అవగాహనకు వ్యాన్, బైక్ ర్యాలీ నిర్వహించి, ప్రచారం చేపట్టారు. బిఎల్‌ఒలు పాల్గొన్నారు.

పిఎం పాలెం: స్వీప్ యాక్టివిటీ పేరిట ఓటర్లలో చైతన్యపరిచేందుకు ఓటరు అవగాహన ర్యాలీని భీమిలి ఆర్‌డిఒ భాస్కర్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఇందులో భాగంగానే అన్ని ఇంజనీరింగ్, డిగ్రీ కళాశాలల్లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. స్టేడియం సమీపంలో ఉన్న వీక్‌నెస్ నుండి తగరపువలస వరకు కొనసాగుతుందన్నారు. పోలింగ్ బూత్‌లలో బిఎల్ఒలు అందుబాటులో ఉంటారని, తప్పనిసరిగా అర్హులంతా తమ పేర్లు ఓటర్ల జాబితాలో ఉండేలా చూసుకోవాలన్నారు. తహశీల్దార్లు, జోనల్ కమిషనర్లు, ఆర్‌ఐలు, బిఎల్ఒలు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ మోడల్ టెస్ట్

ప్రజాశక్తి -తగరపువలస : చిట్టివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫ్రెండ్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం ఎన్ఎంఎంఎస్‌లో ఉచిత శిక్షణ పొందుతున్న విద్యార్థులకు ఉపాధ్యాయులు నాగేశ్వర రావు పర్యవేక్షణలో మోడల్ టెస్ట్ నిర్వహించారు. డిసెంబర్ 3న నిర్వహించనున్న ఈ పరీక్షకు సంబంధించి విద్యార్థుల్లో అవగాహనకు ముందస్తుగా నమూనా పరీక్ష నిర్వహించారు. 90మంది విద్యార్థులు పాల్గొన్నారు

10న మానవ హక్కుల దినోత్సవం

ప్రజాశక్తి -గాజువాక: జాతీయ గ్లోబల్ హ్యూమన్ రైట్స్ అవేర్‌నెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అగనంపూడి రాజీవ్ గాంధీ కళ్యాణ మండపంలో వచ్చేనెల 10న ప్రపంచ మానవ హక్కుల దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు అసోసియేషన్ రాష్ట్ర చైర్మన్ ప్రత్తిపాటి సురేష్ తెలిపారు. మంగళవారం అగనంపూడి పెద్దమడక వచ్చిన సందర్భంగా మాట్లాడుతూ జాతీయ చైర్మన్ కాసాల కోనయ్య ఆదేశాల మేరకు వ్యక్తిగత హక్కులపై ప్రజల్లో అవగాహన, చైతన్యానికి కార్యక్రమాలు చేపడుతున్నామని, ఈ సమావేశానికి 18 రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొంటారన్నారు. విశాఖ జిల్లా చైర్మన్ మోటార్ వెంకటరమణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ, ఉత్తరాంధ్ర రీజనల్ చైర్మన్ ఎలుగుబంటి సత్యనారాయణ, విశాఖ జిల్లా కార్యదర్శి విందుల నారాయణరావు, కోస్తాంధ్ర యూత్ వింగ్ చైర్మన్ ఆర్వి నారాయణ, మీడియా ప్రతినిధి ఎస్-ఎస్ బాబు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల నాణ్యత పరిశీలన

ప్రజాశక్తి- పెందుర్తి :95వ వార్డు రత్నగిరినగర్‌లో రూ.194 లక్షల జివిఎంసి నిధులతో చేపడుతున్న స్పోర్ట్స్ థీమ్ పార్క్ పనులను స్థానిక కార్పొరేటర్ ముమ్మన దేముడు మంగళవారం పరిశీలించారు. పనులను నాణ్యతతో చేపట్టాలని ని సూచించారు.ఈ సందర్భంగా వచ్చే నెలాఖరులోపు పనులను పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లు, అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జివిఎంసి ఇఇ డివిఆర్.మూర్తి, డిఇఇ విజయ్‌కుమార్, ఎఇ దుర్గాప్రసాద్, వర్క్ ఇన్‌స్పెక్టర్ సాయికుమార్, వైసిపి నేతలు ఆకుల గుణకర్, కంచిబోయిన సంతోష్, సుంకర శేఖర్ పాల్గొన్నారు

స్పోర్ట్స్ థీమ్ కాంప్లెక్స్‌ను పరిశీలిస్తున్న కార్పొరేటర్ దేముడు

ఎమ్మెల్యే ముత్తంశెట్టి చొరవపై అఖిలపక్షం హర్షం

ప్రజాశక్తి -మధురవాడ : ప్రజలకు, సంస్థలకు నష్టం వాటిల్లే ఎటువంటి నిర్ణయాలకైనా తాను పూర్తిగా వ్యతిరేకమని, దీనికోసం ప్రజల పక్షాన నిలబడడానికి తాను సిద్ధమని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు స్పష్టం చేశారు. పిఎసిఎస్ భవన సముదాయాన్ని కూల్చేసి, పెట్రోల్ బంక్ పెట్టాలన్న సహకార శాఖ అధికారులు నిర్ణయంపై సంఘం సభ్యులు, ప్రజల నుంచి పూర్తి వ్యతిరేకత వ్యక్తమౌతున్న నేపథ్యంలో, ఎమ్మెల్యే ముత్తంశెట్టి దీనిపై స్పందిస్తూ ఇటువంటి అనాలోచిన నిర్ణయాలు తీసుకోవద్దని సహకార అధికారులను మందలించానన్నారు. సంఘభవనాల కూల్చివేత ప్రతిపాదన ఆగిపోయిందని, సభ్యులు, ప్రజలెవరూ ఆందోళన చెందవద్దని సూచించారు.

ఎమ్మెల్యే ముత్తంశెట్టి చొరవ, స్పందనపై మధురవాడ అఖిలపక్ష పార్టీల నేతలు హర్షం వ్యక్తంచేశారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముత్తంశెట్టిని కలిసి సత్కరించి హృదయ పూర్వక కతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే ముత్తంశెట్టిని కలిసిన వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు, వైసిపి నేతలు పి.కృష్ణమూర్తి పాత్రుడు, పి.హనుమంతరావు, కుడితి రామారావు, వి సన్యాసిరావు, జగపిల్లి అప్పలరాజు, పి మూర్తి బాబు, టిడిపి నేతలు పి ఎల్లం నాయుడు, నరసింగరావు, పి ప్రసాద్, ఎన్ ప్రకాష్, పి.ఉమ, బి.పైడిరాజు, సిపిఎం నేత ఎస్ పైడితల్లి, ఇతర అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

సాంస్కృతిక అంశాలతో వ్యక్తిత్వ వికాసం

ప్రజాశక్తి -ములగాడ: సంగీతం, నాట్యం, గానం, చిత్రలేఖనం మొదలైన సాంస్కృతిక అంశాల్లో పాల్గొనడం ద్వారా వ్యక్తిత్వం వికసిస్తుందని సెయింట్ ఆన్స్ నార్తరన్ ప్రావెన్షియల్ సుపీరియర్ సిస్టర్ సాండ్రీనా అన్నారు. మంగళవారం స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో నిర్వహించిన మెగా నృత్య మేళాలో పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ ప్రేమకుమారి అధ్యక్షత వహించిన కార్యక్రమంలో ఆర్ఎస్. స్వేచ్ఛ సొసైటీ వ్యవస్థాపక కార్యదర్శి డాక్టర్ కె.స్వాతి, ప్రజా వైద్యులు డాక్టర్ జి.సన్యాసమ్మ, జిఎస్‌టి అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్.కొండమ్మ, కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా, సుపీరియల్ సిస్టర్ జయశీల, సిస్టర్ జానీస్, డాన్స్ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించిన శ్రీదేవి, డాక్టర్ హృదయరాజ్ పాల్గొన్నారు. 21 టీములు పాల్గొన్న డాన్స్ పోటీలలో విజేతలకు నగదు బహుమతిని అందజేశారు.

ఐక్యతతోనే సమస్యల పరిష్కారం

ప్రజాశక్తి-పెందుర్తి : ఐక్యతతోనే సమస్యలు పరిష్కారమౌతాయని నాయీ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు అడివివరపు మహేష్ అన్నారు. మంగళవారం 95వ వార్డు చీమలాపల్లిలో సంఘం ఆధ్వర్యంలో వనభోజనాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు అధ్యక్షులుగా ఎ.మహేష్, ఉపాధ్యక్షులుగా వి.వినోద్, సెక్రెటరీ మేడిశెట్టి శ్రీను, జాయింట్ సెక్రెటరీ మల్లువలస రాంబాబు, కోశాధికారి వడ్డాది సన్యాసిరావు, సహాయ కోశాధికారిగా విజినిగిరి వాసు, సభ్యులుగా మల్లువలస తాతబాబు, రాజాన రమేష్‌లను ఎన్నుకున్నారు.

పాండ్రంగిలో గడపగడపకూ...

ప్రజాశక్తి- పద్మనాభం : మండలంలోని పాండురంగ గ్రామంలో మంగళవారం స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి అభివృద్ధితోపాటు. సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ రఘునీ, వైసిపి నేతలు దేవుడుబాబు, అప్పారావు పాల్గొన్నారు.

29 నుంచి గొట్టిపల్లిలో భూ సర్వే

ప్రజాశక్తి -ఆనందపురం: మండలంలోని గొట్టిపల్లి పంచాయతీలో ఈనెల 29, గురువారం నుంచి సమగ్ర భూసర్వే నిర్వహించనున్నట్లు సర్వే విభాగం డిటి శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం గొట్టుపల్లి సచివాలయంలో భూసర్వేపై రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. సర్పంచ్ గంటా జగదీశ్వరరావు, విఆర్ఒ సుమిత్ర, భీమిలి నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ ఇల్లాపు వెంకట్‌జగన్, సచివాలయం కన్వీనర్ కోరాడ శ్రీను, వార్డు సభ్యుడు నాగరాజు పాల్గొన్నారు

అప్పన్న హుండీ ఆదాయం లెక్కింపు

ప్రజాశక్తి- సింహాచలం: సింహాద్రి అప్పన్నకు భక్తులు హుండీలో ద్వారా సమర్పించిన కానుకలను మంగళవారం దేవస్థానం ఇఒ సింగాల శ్రీనివాసమూర్తి పర్యవేక్షణలో లెక్కించారు. 40 రోజులకు భక్తులు హుండీల ద్వారా రూ.2,40,34,556 నగదు, 148 గ్రాముల 500 మిల్లి గ్రాములు బంగారం, 17 కేజీల 700 గ్రాములు వెండితోపాటు 16 దేశాల కరెన్సీ నోట్లు లభించాయి. లెక్కింపు కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులు, దేవస్థానం సిబ్బంది, స్వచ్ఛంద సేవా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆలోచనలు పంచుకోవడం ఓ అనుభూతి

ప్రజాశక్తి -భీమునిపట్నం : ప్రతిఒక్కరూ తమ ఆలోచనలను వేర్వేరు భాషల్లో పంచుకోవడం ఓ అనుభూతి కలుగుతుందని స్థానిక ప్రభుత్వ డైట్ వైస్ ప్రిన్సిపల్ జి రవి అన్నారు. మంగళవారం డైట్‌లో నిర్వహించిన భారతీయ భాషా ఉత్సవాలలో మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమర యోధులు, తమిళ కవిత్వానికి మార్గ దర్శి సుబ్రమణ్య భారతి సంస్మరణార్థం ఈ ఉత్సవాలు జరుపుతున్నట్లు వివరించారు

విద్యార్థులు తమ ఆలోచనలను తమిళం, కన్నడ, పంజాబీ, గుజరాతీ, మలయాళం, మరాఠీ, హిందీ తది తర భాషల్లో వ్యక్త పరిచారు. చార్టులను ప్రదర్శించారు కార్యక్రమంలో అధ్యాపకులు ఎం మహాలక్ష్మి, సోమయాజులు, జె మాధవి, త్రినాధరావు పాల్గొన్నారు

నేరాలు ఘోరాలు

బైకిస్ట్ ఢీకొనడంతో సిఐకి స్వల్ప గాయాలు

ప్రజాశక్తి-కొత్తకోట: కొత్తకోటలో మంగళవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో కొత్తకోట సిఐ సయ్యద్ ఇలియాస్ మహమ్మద్‌కు స్వల్ప గాయలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల మేరకు సిఐ సయ్యద్ ఇలియాస్ మహమ్మద్ స్థానిక మిలిట్రీ నగర్ సమీపంలో నివాసం ఉంటున్నారు. ఇంటి నుంచి బైక్ పై సర్కిల్ కార్యాలయానికి వెళ్తుండగా... అదే రహదారిలో గ్రామానికి చెందిన యువకుడు మరో బైక్‌పై వేగంగా వస్తూ సిఐ బైక్‌ను బలంగా ఢీ కొన్నాడు. సిఐ అదుపు తప్పి బైక్‌తో సహా బోల్తా పడ్డారు. ఈ ప్రమాదంలో సిఐకు స్వల్పగాయాలు అయ్యాయి. స్థానికులు గమనించి ప్రయివేట్ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై సిఐ తీవ్రంగా స్పందించారు. తాను బైక్ పై వెళ్తుండగా వికలాంగ యువకుడు తనను ఢీకొన్నాడని తెలిపారు. సమీపంలో రాళ్లు, బరెన్ రాడ్లు ఉన్నాయని పెను ప్రమాదం తప్పిందన్నారు. ప్రమాదానికి కారకుడైన యువకుడి వాహనం స్వాధీనం చేసుకొని తనిఖీ చేయగా అతని వద్ద ఎటువంటి రికార్డులు లేవన్నారు.

భూరికార్డులు మార్చేశారు : నిర్వాసితుని ఆవేదన

ప్రజాశక్తి -పద్మనాభం: జగనన్న లేఅవుట్ కోసం తన అధీనంలోని భూమిని లాక్కొని, వేరొకరి పేర్లు నమోదు చేశారని నేరెళ్లవలస పంచాయతీ కొయ్యిపేట గ్రామానికి చెందిన కొట్టాన చంద్రరావు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. మండలంలోని తునివలస పంచాయతీలో సర్వేనెంబర్ 54లో తనకు 1.90 ఎకరాల భూమికి పూర్తి హక్కుపత్రాలు తన వద్ద ఉన్నప్పటికీ, జగనన్న ఇళ్ల కోసం తీసుకున్న ఈ భూమిలో కొంతభాగాన్ని కొయ్యిపేటకు చెందిన ఆర్ సూరిబాబు. సర్పంచ్ చందక శ్రీను. అధికారుల అండదండలతో వేరొక పేర్లు నమోదు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించడం లేదన్నారు సమస్యపై భీమిలి సిపిఎం నేతలు ఆర్ఎస్ఎన్ మూర్తి, రవ్వ నర్సింగరావు అధికారులకు వివరించినప్పటికీ ఎటువంటి స్పందన లేదన్నారు. తననుంచి సేకరించిన భూమిని తనకు అప్పగించాలని చంద్రరావు వేడుకుంటున్నాడు.

బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి -మధురవాడ : పి.ఎం.పాలెం శాంతి భద్రతల ఎస్ఐలుగా సురేష్, శ్యామలరావు మంగళవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. నగరం నుంచి వీరు బదిలీపై వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహించిన వెంకటరావుకు సిఐగా ప్రమోషన్‌పై వెళ్లగా, మరో ఎస్ఐ విశ్వనాథంను వన్‌టౌన్ ట్రాఫిక్ ఎస్ఐగా బదిలీ అయ్యారు.

ఆనందపురం : స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కొత్తగా ముగ్గురు ఎస్ఐలు ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఆరిలోవ, దువ్వాడ, వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్లలో పనిచేసిన గంట్యాడ.సంతోష్, ఫోర్త్‌టౌన్, ఎయిర్‌పోర్టు స్టేషన్లలో పనిచేసిన పందిరి. శివ లా అండ్ ఆర్డర్ ఎస్ఐగా, పద్మనాభంలో విధులు నిర్వహించిన ఇ.అప్పలరాజు ట్రాఫిక్ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టారు. వీరికి స్టేషన్ సిబ్బంది స్వాగతించారు.

ఉత్తమ ఉపాధ్యాయునికి ఘన సన్మానం

ప్రజాశక్తి - ఆనందపురం : రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సోషల్ ఉపాధ్యాయులు కె.ప్రేమానందను మంగళ వారం పాఠశాలలో ఘనంగా సన్మానించారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని 26న ఆంధ్రప్రదేశ్ సోషల్ స్టడీస్ టీచర్స్ ఫోరమ్ విజయవాడలో రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించగా, వారిలో ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో ఉత్తమ సోషల్ ఉపాధ్యాయునిగా కె. ప్రేమానంద్ ఎంపికై, ఎస్‌సిఇఆర్‌టి డైరెక్టర్ ప్రతాపరెడ్డి పురస్కారం అందుకున్నారు. ప్రేమానందను సత్కరించిన వారిలో హెచ్‌ఎం బి. శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, కెజియా, కెవిఆర్ పట్నాయక్ భాస్కరరావు, సత్యనారాయణ , రాజు , ప్రసాద్ ఉన్నారు.

ప్రేమానందను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

స్వర్ణ పతక విజేతకు అభినందన

రోషన్‌ను అభినందిస్తున్న కరస్పాండెంట్ భీశెట్టి రాము, విశ్వకీర్తి

ప్రజాశక్తి -సీతమ్మధార : ఈనెల 25,26, 27 తేదీల్లో మన్యం జిల్లా పార్వతీపురంలో నిర్వహించిన 67వ ఎపి ఎస్‌జిఎఫ్ ఇంటర్ డిస్టిక్ స్టేట్ లెవెల్ టోర్నమెంట్‌లో బంగారు పతకం సాధించిన గురుద్వార దరి శ్రీనవోదయ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫస్టియర్ విద్యార్థి పి రోషన్‌కుమార్‌ను మంగళవారం కాలేజీ యాజమాన్యం ఘనంగా సత్కరించి, అభినందించింది. రోషన్‌కుమార్‌ను నవోదయ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ భీశెట్టి రాము, డైరెక్టర్ విశ్వకీర్తి, అధ్యాపకులు, సిబ్బంది, తోటి విద్యార్థులు ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా రోషన్‌కుమార్ మాట్లాడుతూ తల్లిదండ్రులు, అధ్యాపకుల ప్రోత్సాహం, సహకారంతో తాను గోల్డ్ మెడల్‌సాధించానని, ముున్ముందు మరిన్ని పతకాలను సాధిస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కళాశాల డీన్ మురళీప్రసాద్, ప్రిన్సిపల్ సన్యాసినాయుడు పాల్గొన్నారు.

ఘనంగా వైస్ ఎంపిపి జన్మదిన వేడుకలు

శ్రీనుకు కేకు తినిపిస్తున్న జగన్, తదితరులు

ప్రజాశక్తి -ఆనందపురం: . భీమిలి నియోజకవర్గ వైసిసి యూత్ ప్రెసిడెంట్ ఇల్లపు వెంకట జగన్ ఆధ్వర్యంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు పాండ్రంకి శ్రీను జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. శ్రీనుకు స్థానిక వైసిపి నేతలు, యువకులు శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో నాయకులు కోరాడ ముసలినాయుడు, ఇల్లిపిల్లి నరసింగరావు కిరణ్ ,వర్షం వెంకట్, రౌతు శ్రీను, రౌతు చిన్న శ్రీను పాల్గొన్నారు.

'మా' మీడియా సెంటర్ ప్రారంభం

ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి

ప్రజాశక్తి -మధురవాడ : మధురవాడ పరిసర ప్రాంతాల్లోనీ జర్నలిస్టులకు ఉపయోగకరంగా ఉండేందుకు జివిఎంసి రెండవ జోన్, ఏడో వార్డు స్వతంత్రనగర్‌లో సీనియర్ జర్నలిస్ట్ బంగారు అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మా మీడియా హబ్‌ను స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మధురవాడ జోన్‌లోని జర్నలిస్టులకు వృత్తిపరమైన ఉచిత సేవలు అందించేందుకు మా మీడియా హబ్ ఏర్పాటు చేసిన సీనియర్ జర్నలిస్ట్ అశోక్‌కుమార్, ఆయన సతీమణి ఝూన్సీనిఅభినందించారు. కార్యక్రమంలో పిఎంపాలెం సిఐ రామకృష్ణ, జర్నలిస్టులు ఆర్. రామచంద్రరావు, ఎన్. నాగేశ్వరరావు, కృష్ణారావు ,పి విజయ్ కుమార్, సాంబశివరావు, ఆనంద్, రామునాయుడు, మానం శ్రీను, శ్రీనివాస్, పసుపులేటి సురేష్, ఏడో వార్డు కార్పొరేటర్ పిల్లా మంగమ్మ, వార్డు వైసిపి అధ్యక్షులు పోతిన శ్రీనివాసరావు పోతిన హనుమంతురావు, టిడిపి బిసి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు, ఏడో వార్డు టిడిపి అధ్యక్షులు పిల్లా నర్సింగరావు పాల్గొన్నారు.

జీషాన్ హోటల్‌పై ఆకస్మిక దాడి

- నిల్వ ఉంచిన పాడైన ఆహార పదార్థాల గుర్తింపు
- క్షీణించిన పారిశుధ్యంపై రూ.15వేలు జరిమానా
- విశ్లేషణకు శాంపిళ్లను సేకరించిన అధికారులు

ప్రజాశక్తి- పిఎం.పాలెం : పిఎం పాలెంలోని జిషాన్ హోళ్లలో మంగళవారం విజిలెన్స్, ఫుడ్ సేఫ్టీ, జివిఎంసి శానిటేషన్ విభాగం మూడు శాఖల అధికారులు బృందంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. విజిలెన్స్ సిఐ జి.కోటేశ్వరరావు, ఫుడ్ సేఫ్టీ సిఐ ఎస్.ఆనందరావు ఆధ్వర్యంలో నిర్వహించిన దాడుల్లో నిల్వ ఉంచిన, పాడైన ఆహార పదార్థాలను గుర్తించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిషాన్ హోటల్‌లో నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను విక్రయిస్తున్నారనివారం రోజులుగా వస్తున్న ఫిర్యాదులు మేరకు దాడులు నిర్వహించామన్నారు. తమ తనిఖీల్లో రాత్రి వండి నిల్వ ఉంచిన చికెన్ దమ్ బిర్యాని, చికెన్ జాయింట్ దమ్ బిర్యాని, కాల్మీ కబాబ్, తండూరి చికెన్ పీసులను గుర్తించామన్నారు. నిల్వ ఉంచిన ఆహార పదార్థాల శాంపిళ్లను సేకరించి, పరీక్షలకు పంపిస్తామన్నారు. వచ్చిన నివేదిక ఆధారంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిషాన్ హోటల్‌పై తగు చర్యలు తీసుకుంటామన్నారు. కాగా హోటల్‌లోని అపారిశుధ్య పరిస్థితులు, మురుగునీరు నిల్వ ఉండడాన్ని గుర్తించిన జివిఎంసి శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ సీతారాం సంఘటన అక్కడే రూ.15వేల జరిమానా విధించారు. కాగా హోటళ్లలో నాసికరపు, నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను వినియోగదారులకు అంటగట్టి, వారి ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న ఇటువంటి హోటళ్లపై చర్యల్లో అధికారుల ఉదాసీనతపై విమర్శలు వస్తున్నాయి. ప్రజల నుంచి పదేపదే ఫిర్యాదులు వచ్చినంత వరకు అధికారుల్లో కదలిక పోవడం సరికాదంటున్నారు.

పాడైన ఆహార పదార్థాల శాంపిళ్లను సేకరిస్తున్న అధికారులు

శాశ్వతంగా కొత్త పైపులైను ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి -గాజువాక : రోడ్డు విస్తరణలో పాడైన పైప్ లైన్లు స్థానంలో కొత్తగా శాశ్వత పైప్‌లైన్ వేయాలని 75వ వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మీబాయి కోరారు. మంగళవారం వార్డు పరిధిలో మంచినీటి సరఫరాలో ఇబ్బందులను జివిఎంసి వాటర్ విభాగం ఇఇ, డిఇఇలతో కలిసి పరిశీలించారు. సిద్దేశ్వరం రోడ్డు విస్తరణ పనుల వల్ల తాగునీటి సరఫరాలో నెలకొన్న ఇబ్బందులను పరిష్కరించాలన్నారు పాడైన పాతపైపులైన్ల స్థానంలో కొత్తవి అమర్చాలని, లీకేజీలను పూర్తిగా అరికట్టాలని కోరారు.

ఇంజనీరింగ్ అధికారులకు సూచనలు చేస్తున్న కార్పొరేటర్

కుంతీ మాధవస్వామి ఆలయంలో సినిమా షూటింగ్

ఆలయ పరిసరాల్లో సినిమా షూటింగ్ దృశ్యాలు

ప్రజాశక్తి -పద్మనాభం: మండల కేంద్రమైన పద్మనాభంలోని కుంతీ మాధవస్వామి ఆలయంలో మంగళవారం రాజేష్ చిలకవారి నిర్మాతగా, అల్లరి నరేష్. ఫర్యాబ్దుల్లా హీరోయిన్లుగా నిర్మితమౌతున్న చిత్ర షూటింగ్ జరిగింది. అనంత పద్మనాభ స్వామి కల్యాణ పల్లకిని హీరో మోస్తుండగా, అదే సమయంలో ఆలయానికి హీరోయిన్ రావడం, వారి మధ్య ప్రేమ సన్నివేశాలను డైరెక్టర్ మళ్లీ అంకం చిత్రీకరించారు. రెండో షెడ్యూల్‌గా విశాఖ పట్నం పరిసర ప్రాంతాల్లో 13రోజులు, అరకులో మరో ఐదు రోజు షూటింగ్ నిర్వహించనున్నట్లు చిత్రవర్గాలు తెలిపాయి. ప్రస్తుతం జరుగుతున్న ఆన్‌లైన్, సైబర్ మోసాలను ఇతివృత్తంగా ఈ సినిమా ఉంటుందన్నారు

పలుచోట్ల 'బాబు ష్యూరిటీ'పై విస్తృత ప్రచారం

ప్రజాశక్తి -పద్మనాభం : మండలంలోని పద్మనాభం పంచాయతీ అర్చకుని పాలెంలో మంగళవారం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కోరాడ రమణ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి కోరాడ రాజబాబు పాల్గొని. ప్రభుత్వ వైఫల్యాలు ఎండగట్టారు. టిడిపి, జనసేన ఉమ్మడి మేనిఫెస్టోలోని పథకాలను వివరించారు. కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి కె.దామోదరరావు, పార్టీ నేతలు ఎం నందీశ్వరరావు, పి శ్రీను,. జి ప్రసాద్, ఆర్ సన్యాసిరావు, సుమంత్ నాయుడు, కె.లీలావతి లక్ష్మి పాల్గొన్నారు

ములగాడ : రానున్న ఎన్నికల్లో టిడిపి, జనసేన కూటమి గెలుపు ఖాయమని తెలుగు మహిళ అధ్యక్షురాలు సరస్వతి శ్రీ లక్ష్మి అన్నారు మంగళవారం 61వ వార్డు పరిధి మల్కాపురం గొల్ల వీధిలో టిడిపి, జనసేన నేతలు, కార్యకర్తలతో ఇంటింటా భవిష్యత్తు గ్యారెంటీపై ప్రచారం చేశారుజకార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు సర్వసిద్ధి శ్రీలక్ష్మి, ఉరుకుటి చిన్నారావు, అంజూర సన్యాసిరావు . జనసేన కార్యకర్త గొప్ప శంకర్ పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితునికి పరామర్శ

ప్రజాశక్తి- తగరపువలస : స్థానిక మెయిన్ రోడ్డులో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో దగ్ధమైన జస్వంత్ రెడీమేడ్ వస్త్ర దుకాణ యజమాని కటకం సునీత, కుటుంబసభ్యులను టిడిపిఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, నియోజక వర్గ ఇన్‌ఛార్జి కోరాడ రాజబాబు, స్థానిక నాయకులు మంగళవారం పరామర్శించారు. ముందుగా ప్రమాద ప్రాంతాన్ని పరిశీలించారు.ప్రమాదానికి కారణాలు, నష్టం వివరాలను బాధితులను అడిగి తెలుసుకున్నారు. పార్టీ నాయకులు టి సూరిబాబు, బడిగింటి నీలకంఠం, పిట్టా సురేష్, గిడుతూరిశ్రీనివాస్, సాయి జయశంకర్, జోగ సన్యాసిరావు పాల్గొన్నారు

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ చిరంజీవిరావు,టిడిపి నేతలు

సబ్‌స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన

శంకుస్థాపనలో కలెక్టర్, మేయర్ వెంకటకుమారి, కెకె.రాజు

ప్రజాశక్తి -మాధవధార : రాష్ట్ర విద్యుత్‌రంగ చరిత్రలో ఎపి ట్రాన్స్‌కో ఆధ్వర్యంలో ఒకేసారి 16 నూతన సబ్‌స్టేషన్లు నిర్మాణానికి శంకుస్థాపన, 12నూతన సబ్‌స్టేషన్లు ప్రారంభోత్సవాలను సీఎం జగన్ చేయడం చారిత్రాత్మకమని ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజు అన్నారు. దీంతోపాటు భవిష్యత్తు విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని కడప,అనంతపురం జిల్లాల్లో రెండు సోలార్ ప్రాజెక్టుల నిర్మాణానికి వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారన్నారు. ఇందులో భాగంగా జివిఎంసి 51వ వార్డు మాధవదార అంబేద్కర్ కాలనీ వద్ద నూతన సబ్ స్టేషన్ నిర్మాణపనులకు శంకుస్థాపన జరిగింది. కార్యక్రమంలో నగర మేయర్ హరివెంకట కుమారి, జిల్లా కలెక్టర్ ఎ.మల్లికార్జున, 51వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకట రమణ, డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ అల్లు శంకరరావు, విద్యుత్‌శాఖ అధికారులు పాల్గొన్నారు.

క్రికెట్ విజేత ఎదురువానిపాలెం జట్టు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న కోరమండల్ అధికారులు

ప్రజాశక్తి -ములగాడ : కోరమండల్ ఇంటర్నేషనల్ సౌజన్యంతో 58వ వార్డులో నిర్వహించిన ఇంటర్ విలేజ్ క్రికెట్ టోర్నమెంట్‌లో ఎదురువానిపాలెం జట్టు విజేతగా నిలిచించి, వార్డు పరిధిలోని 18 గ్రామాల యువ క్రీడాకారులతో కూడిన జట్లు పోటీల్లో పాల్గొనగా, పిలకవానిపాలెం, ఎదురువానిపాలెం జట్లు ఫైనల్‌కు చేరుకున్నాయి. మంగళవారం జరిగిన తుదిపోరులో ఎదురువానిపాలెం జట్లు విజేతగా నిలిచించి, విజేతకు రూ.25వేలు, రన్నరప్‌కు రూ.15వేలు నగదుతోపాటు షీల్డ్‌ల కోరమండల్ సంస్థ అసోసియేట్స్ వైస్ ప్రెసిడెంట్ హెచ్‌ఆర్ హెడ్‌జిఎస్‌వి. రాజు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ అధికారులు సీనియర్ మేనేజర్ హెచ్‌ఆర్ కె.శ్రీకాంత్, చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ పిల్లా నారాయణపాత్రుడు సెక్యూరిటీ ఆఫీసర్ డిప్యూటీ మేనేజర్ సిఎస్‌ఆర్, వెంకటరమణ ,ధర్మాల వేణు గోపాలరెడ్డి పాల్గొన్నారు.

గృహనిర్మాణాలను వేగవంతం చేయండి

హౌసింగ్‌పై సమీక్షిస్తున్న జెడ్‌సి మల్లయ్యనాయుడు

ప్రజాశక్తి- వేపగుంట : జివిఎంసి ఎనిమిదో జోన్ పరిధిలో గృహనిర్మాణాలను వేగవంతం చేయాలని వార్డు ఎమినిటీస్ సెక్రటరీలను జెడ్‌సి మల్లయ్యనాయుడు ఆదేశించారు. మంగళవారం జోనల్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ, జోన్ పరిధిలో 12,234 ఇళ్లు ప్రారంభంకాగా, వాటిలో 8,900 గృహనిర్మాణాలు ప్రారంభమై వివిధ దశల్లో నిర్మాణాల్లో ఉన్నాయన్నారు. ఇంకా 1234 ఇళ్ల నిర్మాణాలు ప్రారంభం కాలేదని, వాటిని వెంటనే ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. లబ్ధిదారుల బ్యాంకు అకౌంట్లను ప్రారంభించాల్సి ఉందని, అలాగే ఇళ్లన్నీ జియోట్యాగింగ్ చేయాలని ఆదేశించారు. గృహనిర్మాణానికి సంబంధించి పూర్తి వివరాలతో వార్డు కార్యదర్శులకు అనునిత్యం అధికారులకు అందుబాటులో ఉండాలని సూచించారు. హౌసింగ్ డిఇఇ ఎ.సూర్యారావు, సిబ్బంది పాల్గొన్నారు.

జిఐఎస్ సబ్ స్టేషన్‌తో జిల్లా మరింత అభివృద్ధి

- కలెక్టర్ రవి పట్టన్ శెట్టి
- వర్చువల్‌గా శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి

ప్రజాశక్తి-అచ్యుతాపురం

ఏపిఎస్ఈజెడ్‌లో జిఐఎస్ విద్యుత్తు ఉపకేంద్రం ఏర్పాటుతో జిల్లాలో అన్ని రంగాలు సర్వతోముఖాభివృద్ధి చెందుతాయని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి చెప్పారు. అచ్యుతాపురం సెజ్‌లో ఏపీ ట్రాన్స్‌కో ఆధ్వర్యంలో రూ.875.42 కోట్లతో నిర్మాణం చేయ తలపెట్టిన 400/220 కెవి గ్యాస్ ఇన్సులేటెడ్ విద్యుత్ ఉపకేంద్రానికి ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి మంగళవారం వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ కేంద్రం ఏర్పాటు వలన అనకాపల్లి జిల్లాలో పారిశ్రామిక రంగం మరింత అభివృద్ధి చెందుతుందని చెప్పారు. లోవోల్టేజ్ కారణంగా వచ్చే నష్టాలు తీరుతాయన్నారు. ఇది రాష్ట్రంలోనే రెండవ అతిపెద్ద సబ్ స్టేషన్ అని పేర్కొన్నారు. పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బి.వి.సత్యవతి మాట్లాడుతూ సబ్ స్టేషన్ మూలంగా పారిశ్రామిక అభివృద్ధితో పాటు రైతులకు నిరంతర విద్యుత్తు అందుతుందన్నారు. ఎలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబు రాజు మాట్లాడుతూ అధునాతన సాంకేతికతో నిర్మిస్తున్న ఈ సబ్ స్టేషన్ పనులు పూర్తయినట్లైతే జిల్లాలో ఓల్టేజీ సమస్య పరిష్కారం అవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పోలీసు సూపరింటెండెంట్ కెవి.మురళీకృష్ణ, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, ఏపీ ఈపీడీసీఎల్ డైరెక్టర్ రమేష్ ప్రసాద్, చీఫ్ ఇంజనీర్ నారాయణమూర్తి, డిసిసిబి మాజీ చైర్మన్ యు సుకుమార్ వర్మ, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు పాల్గొన్నారు.

శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్, ఎస్‌పి. ఎంపీ, ఎమ్మెల్యే తదితరులు

గోల్డ్ మెడల్ చూపుతున్న శ్రీవైష్ణవి, కళాశాల అధికారులు

యోగా పోటీల్లో డైట్ విద్యార్థికి గోల్డ్ మెడల్

ప్రజాశక్తి -అనకాపల్లి

ఈ నెల 26, 27 తేదీలలో జరిగిన జెయన్‌టియు జివి అంతర కళాశాలల యోగా పోటీలలో స్థానిక దాడి ఇనిస్టిట్యూట్ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ బిటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న సిఎస్ఎమ్ విద్యార్థి ఎమ్.శ్రీ వైష్ణవి గోల్డ్ మెడల్ సాధించారు. డిసెంబర్ 1 నుండి 4 వరకు చెన్నై అన్నా యూనివర్సిటీలో జరిగే అంతర్ విశ్వ విద్యాలయ యోగా పోటీలలో ఆమె పాల్గొంటున్నట్లు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ బిసిహెచ్ శ్రీనివాసరావు తెలిపారు. తమ కళాశాల విద్యార్థి అంతర కళాశాలల పోటీలలో గోల్డ్ మెడల్ సాధించి అంతర్ విశ్వ విద్యాలయాల యోగా పోటీలకు అర్హత సాధించడం పట్ల కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. వైకుంఠరావు , డీన్ అకాడమిక్స్ డాక్టర్ కె పార్వతి, కో ఆర్డినేటర్ కృష్ణ నాగ్, కళాశాల అధ్యాపక , అధ్యాపకేతర సిబ్బంది హర్షం తెలియజేశారు.

విద్యా సంస్కరణలతో పాఠశాలల మూత

ప్రజాశక్తి- అనకాపల్లి

వైసిపి ప్రభుత్వం విద్య వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణల ప్రభావం వలన ప్రభుత్వ, ఎయిడెడ్ బడులు గడిచిన నాలుగు సంవత్సరాలలో 4709 మూతపడ్డాయని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెత్తందారులకు, పేదలకు మధ్య యుద్ధమని, తాను పేదల పక్షమని చెబుతున్న జగన్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలు లేకుండా చేస్తున్నారని విమర్శించారు. కరోనా సమయములో చిన్న ప్రైవేటు పాఠశాలల్లో నడపలేక 2664 మూసి వేసుకున్నారన్నారు. నోబుల్ టీచర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కాండ్రేగుల సత్యనారాయణ మాట్లాడుతూ పాఠశాలలు మూతపడడంతో ప్రభుత్వ పాఠశాలల్లో చేరే విద్యార్థుల సంఖ్య తగ్గి, నాలుగు సంవత్సరాలలో 1,90,881 మంది ప్రభుత్వ విద్యకు దూరమయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు. విలేకరుల సమావేశంలో బీసీ సెల్ అధికార ప్రతినిధి విల్లూరి రమణబాబు, కాండ్రేగుల సత్యనారాయణ, వేగి వెంకటరావు, కొణతాల కాసుబాబు తదితరులు పాల్గొన్నారు.

దొంగ ఓట్లపై కలెక్టర్‌కు టిడిపి వినతి

ప్రజాశక్తి- అనకాపల్లి

తెలుగుదేశం జనసేన పార్టీల కలయికతో ఓటమి భయం పట్టుకున్న వైసీపీ నాయకులు దొంగ ఓట్లపై దృష్టి సారించారని టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ద నాగ జగదీశ్వరరావు కలెక్టర్ రవి పటాన్ శెట్టి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ మేరకు మంగళవారం దొంగ ఓట్ల జాబితా వివరాలను కలెక్టర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ సానుభూతిపరుల ఓట్లు తొలగిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. ఓటర్ లిస్టులో చనిపోయిన వారి డేటాను, డబల్ ఎంట్రీలను, వలస ఓట్లను, ఒకే డోర్ నెంబర్లో అధిక శాతం ఓట్లు ఉన్నవారిని, జీరో డోర్ నెంబర్ గల గృహాలను, డూప్లికేట్ ఓట్లను, ఫోటో లేని ఓట్లను, వ్యక్తులు లేకుండా, ఉన్న దొంగ ఓట్ల సమగ్ర వివరాలను అనకాపల్లి పార్లమెంటు పరిధిలో ఆరు నియోజకవర్గాల డేటాను జిల్లా కలెక్టర్ పటాన్ శెట్టి రవికి నాగజగదీశ్వరరావు లిఖితపూర్వకంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి యలమంచిలి, మాడుగుల నియోజకవర్గాల ఇన్‌చార్జులు ప్రగడ నాగేశ్వరరావు, పివిజి కుమార్, పార్లమెంట్ కార్యాలయం కార్యదర్శి బొలిశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న టిడిపి నాయకులు

నగదు అందిస్తున్న ముత్యాల వెంకటేశ్వరరావు

పద్మావతి భజన మండలి సభ్యులకు వితరణ

ప్రజాశక్తి-అనకాపల్లి : జిల్లాలోని చోడవరం నియోజకవర్గ పరిధి కొత్తకోట గ్రామంలో శ్రీనివాస కళ్యాణాన్ని పురస్కరించుకొని పద్మావతి భజన మండలి సభ్యులకు ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు స్థానిక నర్సింగరావుపేటలోని తన ప్రధాన కార్యాలయంలో రూ. 50 వేలు నగదును అందించారు. ఈ సందర్భంగా ఎంవిఆర్ మాట్లాడుతూ, ప్రతీ ఒక్కరూ దైవ కార్యక్రమాలు, ఇతరులకు సేవ వంటివి తప్పనిసరిగా చేస్తుండాలని సూచించారు. ఈ మేరకు భజనమండలి సభ్యులు ఎంవిఆర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.వి.ఆర్ యువసేన సభ్యులు, సంజూ బాబు టీం పాల్గొన్నారు.

గుండెపోటుతో టిడిపి నేత గొంప మృతి

ప్రజాశక్తి-సబ్బవరం

మండలంలోని టెక్కలిపాలెం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు (ఎన్ఆర్ఐ) గొంప వెంకటరమణ (44) మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. వెంకటరమణ ఆకస్మిక మరణంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. గ్రామస్తులు శోకసంద్రంలో మునిగిపోయారు. రమణ మరణ వార్త విన్న మండలంలోని పలు గ్రామాల నుంచి, ఇతర మండలాల నుంచి పార్టీలకు అతీతంగా నాయకులు తరలివెళ్లి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. మాడుగుల మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు వెంకటరమణ మతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. రమణకు తండ్రి నాయనప్ప, తల్లి సత్యవమ్మ (సర్పంచ్), భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. సౌత్ ఆఫ్రికా నుంచి కంపెనీ ప్రతినిధులు రావలసి ఉండడంతో బుధవారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

లింగ వివక్షపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి - కశింకోట

జెండర్ మాసోత్సవాల్లో భాగంగా కశింకోట మండలం తీడా పంచాయతీలో లింగ వివక్షపై అవగాహన ర్యాలీ మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సత్యనారాయణ మాట్లాడుతూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం జెండర్ వివక్ష వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. మహిళలపై జరుగుతున్న హింస, అత్యాచారాలు, లింగవివక్ష, ఇతర సామాజిక సమస్యలపై అవగాహన, మహిళా విద్య, బాల్య వివాహాల నిరోధించడం, మహిళా ఆరోగ్యం, పోషకాహారం గురించి మహిళలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం శ్రీనివాసరావు, సీసీలు శ్రీను, రామకృష్ణ, వివఎ లు భవాని, మణిరాజు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-అనకాపల్లి

అనకాపల్లి మండలం పాపయ్య సంతపాలెం గ్రామంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వైసీపీ పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్ తెలిపారు. ఈ మేరకు ఆయన గ్రామంలో మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తమ సమస్యలను రత్నాకర్‌కు వివరించారు. ప్రధానంగా గ్రామంలో లోవోల్టేజీ కారణంగా ఇబ్బందులు పడుతున్నామని, మోటార్లు, పలు విద్యుత్ పరికరాలు కాలిపోతున్నాయని, అదనంగా గ్రామంలో రెండు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని కోరారు. గ్రామంలో విద్యుత్ లైన్‌మెన్, హెల్పర్ లేరన్నారు. దోబీఖానా లేకపోవడంతో బట్టలు ఉతికేందుకు అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని రజకులు చెప్పారు. రెండేళ్ల క్రితం ల్యాండ్ పూలింగ్‌లో భాగంగా బి-ఫారం భూములను తీసుకున్నారని, తమకు వేరేచోట ఇవ్వాల్సిన 18 సెంట్ల స్థలాన్ని ఇప్పటికీ కేటాయించలేదని వివరించారు. దీనికి స్పందించిన రత్నాకర్ ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట వైసిపి నాయకులు బొడ్డపాటి రాజారావు, గ్రామ సర్పంచ్ తదితరులున్నారు.

స్థానికులతో మాట్లాడుతున్న వైసిపి నేత రత్నాకర్

నేడు కె.కోటపాడులో 'జగనన్నకు చెబుదాం'

ఏర్పాట్లును పర్యవేక్షిస్తున్న ప్రత్యేకాధికారి, తహశీల్దారు

ప్రజాశక్తి-కె.కోటపాడు

అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి ఆధ్వర్యంలో మండల స్థాయిలో "జగనన్నకు చెబుదాం" ప్రత్యేక స్పందన కార్యక్రమం బుధవారం కె.కోటపాడు మండల కేంద్రంలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం కె.కోటపాడు-మేడిచర్ల రోడ్డులో ఉన్న స్థానిక సచివాలయం సమీపంలోగల శ్రీరామ కళ్యాణ మండపంలో బుధవారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకూ జరగనుంది. ఈ ప్రత్యేక స్పందన సఫలీకృతం కావడానికి అధికారులు మంగళవారం ఏర్పాట్లు చేశారు. అర్జీదార్ల కోసం హెల్ప్ డెస్క్, అప్లికేషన్ రిజిస్ట్రేషన్, దరఖాస్తుల స్కానింగ్, నిరక్షరాస్యులైన అర్జీదారుల కోసం దరఖాస్తులను రాసేవారు తదితర సౌకర్యాలు మండల ప్రత్యేక అధికారి నాగలక్ష్మి, తహశీల్దార్ జె.రమేష్‌బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజలు తమ సమస్యలను కలెక్టర్‌కు తెలియజేయచ్చు. ఈ ఏర్పాట్లలో ఉప-తహసీల్దార్ డి.రమేష్‌బాబు, ఆర్ఐ డి.జానకి, పంచాయతీ కార్యదర్శి వి.ప్రసాద్, వీఆర్వోలు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి- అనకాపల్లి

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఏపీఐడబ్ల్యుసి చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్ కోరారు. మండలంలోని తుమ్మపాల గ్రామంలో మంగళవారం జన జాతీయ గౌరవ దినోత్సవం 2023-వికసిత భారత సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి గొర్లి సూరిబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందని చెప్పారు. అనంతరం దిలీప్ కుమార్, సూరిబాబు చేతుల మీదగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. వ్యవసాయానికి ఎరువులను పిచికారి చేసే డ్రోన్ పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తట్ట పెంటయ్య నాయుడు, వైస్ ఎంపీపీ విల్లూరి చంద్రశేఖర్ కుమారి, ఎంపీటీసీలు పంచాదార్ల కన్నరావు, పస్పీర్ వెంకటలక్ష్మి, వడ్డాది భారతీ అశోక్, చదరం నాగేశ్వరరావు, దంతులూరి కళ్యాణ్ చక్రవర్తి, పడాల గణపతి, వైస్ సర్పంచ్ చదరం చిన్న, కనుబుడ్డి శంకర్రావు, వార్డు మెంబర్లు , జిల్లాస్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు డిఎల్‌డివో, డిఎంహెచ్వో, ఎంపీడీవో, ఈఓపిఆర్డి, డాక్టర్లు ,ఏపీవో, ఎసిడిపిఒ,వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

చేతివృత్తిదారులను మోసం చేసిన వైసిపి ప్రభుత్వం

ప్రజాశక్తి-కె.కోటపాడు

రాష్ట్రంలో వైఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేతివృత్తిదారులు, ఎస్సీ ఎస్టీ కుటుంబాలను మోసం చేసిందని ఎపి కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్ర దేవుడు అన్నారు. మండల కేంద్రంలో సిఐటియు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాదయాత్ర చేసినప్పుడు కల్లుగీత కార్మికులను అన్ని విధాలుగా ఆదుకుంటామని చెప్పిన జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత వాగ్దానాలు మరిచి తీవ్ర అన్యాయం చేశారని పేర్కొన్నారు. కల్లుగీత వృత్తి పరిశ్రమను నెలకొల్పి యువతకు ఉపాధిని కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం మాదిరిగా మన రాష్ట్రంలో కూడా కల్లుగీత కుటుంబాలను ఆదుకోవాలన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు విచ్చలవిడిగా తాటి, ఈత చెట్లను నరికి వేస్తున్నా అధికారులు, ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. పంచాయతీలలో ఉన్న చెరువుగట్లుపై ఈత, తాటి చెట్లకు రక్షణ కల్పించాలని గీత కార్మికులకు అప్పగించాలని, భూములు కేటాయించి అందులో ఈత. తాటి చెట్లు పెంచుకొని విధంగా సౌకర్యాలు కల్పించాలని, అమ్ముకోవడానికి మార్కెట్ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు.

మాట్లాడుతున్న కల్లుగీత కార్మిక సంఘం నేత ఎర్రా దేముడు

బోరు పనులు ప్రారంభిస్తున్న గేదెల సత్యనారాయణ తదితరులు

బోరుబావుల నిర్మాణ పనులు ప్రారంభం

ప్రజాశక్తి- బుచ్చయ్యపేట : మండలంలోని కోవిలపల్లి గ్రామంలో పాడి రైతుల కల్లాల వద్ద విశాఖ డెయిరీ మంజూరు చేసిన రెండు తాగునీటి బోర్ల నిర్మాణ పనులను మంగళవారం విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, వైసిపి మండల నాయకులు కొల్లుమల్ల అచ్చం నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖ డెయిరీ రైతుల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. విద్యా ఉపాధి అవకాశాలను పాడి రైతుల కుటుంబాలకు అందించడం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ సీత బుజ్జి, పలువురు సర్పంచులు, ఎంపిటిసీలు, రైతుల పాల్గొన్నారు.

ఎస్ఎస్ఎ ఉద్యోగుల వినతి

ప్రజాశక్తి- కశింకోట : సర్వ శిక్ష అభియాన్‌లో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు మంగళవారం తమ సమస్యలపై కశింకోట ఎంఇఒ-2 సూర్యనారాయణమూర్తికి మంగళవారం వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 3 నెలలు నుండి జీతాలు ఇవ్వలేదని, తక్షణమే జీతాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డిసెంబర్ 2న సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో పందిరి సత్తిబాబు, ఏ.రవి, ఆర్.లక్ష్మి, డి.రూన్సీ, వసంత, రవికుమార్ పాల్గొన్నారు.

ఆలయాల్లో అన్న సమారాధన

s.కోటపాడు : కార్తీక మాసాన్ని పురస్కరించుకొని మండలంలోని ఆర్వై అగ్రహారం వంటాకుల వారి కల్లాల్లో గ్రామ దేవత పైడితల్లమ్మ అమ్మవారి గుడి వద్ద, డి.అగ్రహారంలోని పైడితల్లమ్మ అమ్మవారి ఆలయం వద్ద మంగళవారం అన్న సమారాధన కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం నుంచి అమ్మవారికి మహిళలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. టిడిపి మాడుగుల నియోజకవర్గం ఇన్‌చార్జి పివిజి కుమార్ అమ్మవారిని దర్శించుకుని ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కస్సూరు లక్ష్మి, నాగభూషణం, వైస్ సర్పంచ్ లెక్కల అచ్చిబాబు, పైడితల్లమ్మ యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

తీరానికి చేరిన రాజేష్ మృతదేహం

ప్రజాశక్తి-అచ్యుతాపురం : ఆదివారం సముద్రంలో గల్లంతైన విద్యార్థి జంగాల రాజేష్ మృతదేహం మంగళవారం మధ్యాహ్నం పూడిమడక తీరానికి చేరుకుంది. మృతుడు తంతడి సముద్రతీరానికి సమీపంలో ఆదివారం స్నానానికి దిగి గల్లంతైన విషయం తెలిసిందే. రెండు రోజులుగా రాజేష్ జాడ కానరాలేదు. మంగళవారం పూడిమడక తీరానికి మృతదేహం చేరినట్లుగా స్థానిక మత్స్యకారుల ద్వారా తెలిసింది. పూడిమడక మెరైన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ మల్లేశ్వరరావు రాజేష్ మృతదేహాన్ని పరిశీలించి, పరవాడ పోలీసులకు అప్పగించారు పోస్టుమార్టం నిమిత్తం అనకాపల్లి ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

పేదలకు అన్నదానం

ప్రజాశక్తి- కశింకోట : మాజీ మంత్రి, విశాఖ ఉత్తరం నియోజకవర్గం శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలలో భాగంగా మంగళవారం కశింకోటలో సత్యసాయి సేవా కేంద్రంలో 120 మందికి అన్నదానం చేసి, దుప్పట్లు పంపిణీ చేశారు. రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొంతిని శ్రీనివాసరావు, మాజీ వైస్ ఎంపీపీలు వేగి గోపికృష్ణ, పెంటకోట రాము సుబ్బలక్ష్మి చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కలగా సోమేశ్వరరావు, నైయినంశెట్టి రమణారావు, సిదిరెడ్డి సూర్యనారాయణ, తకాసీ కృష్ణ, జెర్రిపోతుల నూకునాయుడు, షేక్ బాబర్, బుదిరెడ్డి గంగయ్య, నారిపిల్లి ప్రసాద్ పాల్గొన్నారు.


అన్నదానం చేస్తున్న టిడిపి నాయకులు

ఓటు నమోదుపై అవగాహన

మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు

నర్సీపట్నం టౌన్ : నూతన ఓటర్ల నమోదుపై ఆర్డీవో హెచ్‌వి.జయరాం ఆధ్వర్యంలో మంగళవారం అబీద్ సెంటర్‌లో రెవెన్యూ, సచివాలయం సిబ్బంది అవగాహన ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ, జనవరి 1 2024 నాటికి తుది ఓటర్ల జాబితా నమోదు ప్రక్రియలో ఓటర్లను భాగస్వామి చేయడానికి అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవిబాబు, తహసిల్దార్ అన్నాజీరావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-చోడవరం

ఓటు నమోదుపై అవగాహన కల్పిస్తూ మండల రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాల విద్యార్థులు మంగళవారం డిగ్రీ కళాశాల ప్రాంగణంలో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ తిరుమల బాబు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందాలని, ఓటర్ నమోదు అయ్యే కార్యక్రమాన్ని చైతన్యవంతంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ టి రాధాకృష్ణ, ఎంపీడీవో ఎస్వి శ్యామసుందర్, కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

రావికమతం : ఓటు హక్కుపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తహసిల్దార్ మహేశ్వరరావు తెలిపారు. మండల కేంద్రంలో ర్యాలీ, మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేయించుకోవాలని తెలిపారు. యువతీ, యువకులు నమోదు చేయించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సర్వేయర్, ఆర్ఐ సతీష్ పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతు చేయాలని నిరసన

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక అండర్ బ్రిడ్జి నుంచి రైల్వే స్టేషన్ వెళ్లే మార్గంలో రోడ్డు పూర్తిగా శిథిలమైందని, దానిని మరమ్మతు చేయాలని కోరుతూ ప్రజాసంఘాల ఆధ్వర్యాన మంగళవారం రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ మరమ్మతుల పేరుతో శుభ్రంగా ఉన్న రోడ్లకు పాడు చేసి వాటిని అలా వదిలేస్తున్నారని ఆరోపించారు. వీటిపై ప్రజా ప్రతినిధులు, జీవీఎంసీ అధికారుల నిర్లక్ష్య వైఖరిపై ధ్వజమెత్తారు. స్థానిక అండర్ బ్రిడ్జి నుంచి రైల్వే స్టేషన్ వెళ్లే మార్గంలో రోడ్డులో రాత్రి వేళల్లో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. దీనిపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు డాక్టర్ చిన్నియాదవ్, ఆళ్ల ప్రవీణ్ కుమార్, సూదికొండ మాణిక్యాలరావు, బొడ్డు సోమరాజు, బుగిడి నూక అప్పారావు, తమ్మిన అప్పారావు, ముగడా అప్పారావు, పల్లా సత్యఅప్పారావు, భరణికాన సూరిబాబు, ఉప్పల సాయి, పల్లా తాతారావు, వి సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య మిత్రల యూనియన్ కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి -అనకాపల్లి : ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య మిత్రల కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ అనకాపల్లి జిల్లా కార్యవర్గం ఎన్నిక మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జి. కనకం అధ్యక్షతన జరిగింది. యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షునిగా వైఎన్.భద్రం, అధ్యక్షునిగా గురు కనకం, ఉపాధ్యక్షులుగా అలుసూరి మూర్తి, కార్యదర్శిగా బిరుదుల గన్నేశ్వరరావు, సహాయ కార్యదర్శిగా గెడ్డాలు సోది నాయుడు, కోశాధికారులుగా బోలం కరుణ, ద్వారపూడి శివ శంకర్, కమిటీ సభ్యులుగా బతిరెడ్డి రమణి, మేరీ రహమద్ని, అయ్యప్ప రెడ్డి బాబయమ్మ, బావారావు దుర్గాప్రసాద్ తదితరులు ఎన్నికయ్యారు. ఎన్నికలు పర్యవేక్షకులుగా రాష్ట్ర యూనియన్ గౌరవాధ్యక్షులు సిహెచ్ గోవింద్ వ్యవహరించారు. నూతనంగా ఎన్నికైన కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ రోగులకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించే లా కృషి చేయడంతో పాటు ఆరోగ్య మిత్రలు తమ విధుల్లో ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని చెప్పారు.

వికలాంగులు స్వయం సమృద్ధి సాధించాలి

ప్రజాశక్తి-అచ్యుతాపురం : వికలాంగులు స్వయం సమృద్ధి సాధించాలని జాతీయ అవార్డు గ్రహీత పిఎస్‌టి పట్నాయక్ అన్నారు. అచ్యుతాపురం మండల వికలాంగుల ఆశ్రమ పాఠశాలలో మంగళవారం వికలాంగ విద్యార్థులతో జిల్లా స్థాయి అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ కే సత్యనారాయణ మాట్లాడుతూ గతంలో ఎంతోమంది లోన్లు తీసుకొని తిరిగి చెల్లించకపోవడం వల్ల, కొత్త రుణాలు మంజూరు చేయడానికి వీలు పడటం లేదన్నారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి కిరణ్ కుమార్, జిల్లా గ్రామీణ అభివృద్ధి ఏజెన్సీ అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ డైజీ, ఎపిఎం చిన్నతల్లి, యూనియన్ బ్యాంక్ ప్రతినిధి రాజేష్, జోగినాథ్, సత్యనారాయణ, చాముండేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

సాయి కుల్వంత్‌లో ప్రాంగణ నియామకాలు

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ దరి శ్రీసాయి కుల్వంత్ డిగ్రీ కళాశాలలో మంగళవారం ప్రాంగణ నియామకాలు జరిగాయి. టిసిఎస్, కోజెంట్ ఈ సర్వీసెస్, డెక్కన్ కెమికల్స్, ఐసిఐసిఐ బ్యాంక్, ఇసుజు మోటార్స్, సియాన్, ఈ హెచ్ డబ్ల్యు ఏ సుమిత్, శ్రీకాళహస్తి పైప్స్ కంపెనీ, సోలార ఫోన్ తదితర కంపెనీలు చేపట్టిన నియామకాలకు 128 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. వారిలో 62 మంది ఎంపికయ్యారు. వీరికి నియామక పత్రాలను ఆయా కంపెనీల ప్రతినిధులతో పాటు కళాశాల కరస్పాండెంట్ కామరాజు చేతుల మీదుగా అందజేశారు.

'భవిష్యత్ గ్యారెంటీ'పై ప్రచారం

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి పట్టణం నెయ్యిల వీధి, వన్ వే ట్రాఫిక్ డౌన్ ప్రాంతాలలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ పాల్గొని మాట్లాడారు. రాష్ట్రానికి పట్టిన వైసిపి జబ్బుకు టిడిపి-జనసేన పోత్తే వ్యాక్సిన్ అని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో తుమ్మపాల మాజీ సర్పంచ్ కర్రి బాబి, మల్ల సురేంద్ర, భాను, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంబలం పూజ

ప్రజాశక్తి-అనకాపల్లి : పట్టణంలోని శ్రీ భోగలింగేశ్వర సమేత సర్వకామదాంబ అమ్మవారి ఆలయ మండపంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయ కమిటీ ఛైర్మన్ ఆళ్ల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం అయ్యప్ప స్వామి అంబలం పూజ భారీగా నిర్వహించారు. భోగ లింగేశ్వర స్వామి ఆలయ అర్చకులు పేరూరి చిన్ని, పట్టణంలోని గౌరీపంచాయతన అయ్యప్ప స్వామి ఆశ్రమం, గౌరీ రైతు సంఘం ఆశ్రమం, గౌరీ గ్రంథాలయ ఆశ్రమం, కన్యకా పరమేశ్వరి ఆశ్రమం, ఇంకా పలు ఆలయాల నుంచి అయ్యప్ప స్వాముల గురు స్వాములు ఈ వేడుకలో పాల్గొన్నారు. సుమారు 18 మంది గురు స్వాములు పర్యవేక్షణలో జరిగిన ఈ అంబలంపూజలో అధిక సంఖ్యలో అయ్యప్ప స్వామి భక్తులు, శివ భక్తులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో డిఇఒ ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి-అచ్యుతాపురం : మండలంలో కొండకర్ల, హరిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటలక్ష్మమ్మ ఆకస్మికంగా సందర్శించారు. తరగతి గదులకు వెళ్లి విద్యార్థులను పలు అంశాలపై ప్రశ్నలు వేసి జవాబులు తెలుసుకున్నారు. భోజనం తయారీ వంటశాలను సందర్శించి భోజనాలు తయారీ విధానాన్ని పరిశీలించారు. వంట చేసే సమయంలో ఆహార పదార్థాలను శుభ్రంగా కడిగి వంట చేయాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. నాణ్యమైన వంట తయారు చేయాలని సూచించారు. ఆమె వెంట మండల విద్యాశాఖ అధికారి సిఆర్‌కే దేవరాయలు తదితరులున్నారు.

ఉచిత పశు వైద్య శిబిరం

ప్రజాశక్తి-అచ్యుతాపురం : హెరిటేజ్ డెయిరీ ఆధ్వర్యంలో మంగళవారం మర్రిపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని మేనేజర్ కూండ్రపు శేషు ప్రారంభించారు. ఈ సందర్భంగా 40 పశువులకు డి వార్మింగ్ చేశారు. కార్యక్రమంలో సిహెచ్ రాము, ఎస్ శంకర్రావు, ఎం రామగోపాలకృష్ణ, దేవుళ్ళు, ఎం వరలక్ష్మి, ఎస్ రవి, ఎం బాబూజీ, శివ రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్‌పిఎస్ నాయకుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి-సబ్బవరం : మండల మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని బంగారమ్మపాలెం గ్రామంలో అనకాపల్లి జిల్లా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తదితర అనుబంధ సంఘాల ముఖ్య నాయకుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. కార్యక్రమంలో గొటివాడ స్మార్ట్ కుమార్, నీటిపల్లి ముత్యాలు, దువ్వ దుర్గాలు, బొర్రా జయరాజు, కోటి అప్పారావు, రాజుబాబు, చిన్న అప్పారావు, మంగరాజు, మల్లిబాబు పాల్గొన్నారు.

గిట్టుబాటు కాని మిరప

-అధికంగా సాగు ఖర్చులు
-నష్టపోతున్న రైతులు

ప్రజాశక్తి-కోటవురట్ల: రాష్ట్రంలో గుంటూరు మిర్చికి ఎంతో ప్రసిద్ది అనేది అందరికీ తెలిసిన విషయమే.. కోటవురట్ల మండలం విషయానికి వస్తే చౌడవాడ మిర్చి చాలా ఘా(హా)ట్. గతంలో సమీప ప్రాంతం గొట్టువాడ, కైలాస పట్నం గ్రామాలలో అధికంగా సాగు చేసేవారు. ప్రస్తుతం చౌడువాడ గ్రామంలో సుమారుగా అంతా చిన్న కారు రైతులే కావడంతో దాదాపుగా ప్రతి ఒక్కరు గ్రామంలో ఎంతో కొంత మిరప పంట సాగు చేస్తున్నారు. నవంబర్ నుంచి మార్చి వరకు మిరప సాగు చేస్తారు. సుమారు 100 ఎకరాల వరకు సాగు చేస్తారు. గ్రామంలో పండిన మిర్చి పంట చాలా హాట్ గా ఘాటుగా ఉంటుంది.

ఈ ఏడాది చీడపీడలు అధికంగా ఉండటం, సాగు ఖర్చులు అధికమవడం, కూలీల, ఎరువులు, పురుగు మందులు రేట్లు అధికం కావడంతో గిట్టుబాటు కాలేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. చాలామంది చిన్న రైతులు కావడంతో కుటుంబ సభ్యులంతా కలిసి పని చేస్తుంటారు. మిరప చివరి దశకు చేరుకునే సమయంలో అదే భూమిలో బీర సాగు చేయడంతో కాస్త లాభసాటిగా ఉంటున్నట్లు మరికొందరు రైతులు చెబుతున్నారు. బీర సాగుకు పందిరి తీగ అవసరం. అప్పటికే మిరప సాగు పూర్తి కావడంతో మిరప మొక్కలు దాదాపు నాలుగు మూడున్నర అడుగుల మేర ఉండటంతో మిరప చెట్ల పైకి బీర తీగలు ఎక్కించి కాపు తీస్తూ ఉంటామని, దీంతో బీరపాదుకు పందిరి అవసరం లేకుండా దిగుబడి రావడం, పండించిన బీర నేరుగా రైతు వద్దకు వచ్చి కొనుగోలు చేసుకుంటారు.

మిరప సాగు

పెరిగిన పెట్టుబడులు

మిరప సాగుకు పెట్టుబడి కూడా గతంతో పోలిస్తే రెండు రెట్లు పెరిగి పోయింది. ఎరువులు పెరిగి పోవడంతో ఖర్చులు అధికం అవుతున్నాయి. దీంతో నష్టాల పాలవు తున్నాం.

కృష్ణ ,
రైతు

జ్యోతిరావుపూలేకు ఘన నివాళి

అనకాపల్లిలో నివాళి అర్పిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి-యంత్రాంగం

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే 133వ వర్ధంతి కార్యక్రమాలు జిల్లాలోని పలు చోట్ల ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

దేవరాపల్లి : మండలంలోని తారువలో ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలునాయుడు క్యాంపు కార్యాలయంలో మంగళవారం జ్యోతి రావ్ పూలే వర్ధంతి సందర్భంగా అయన చిత్రపటానికి డిప్యూటీ సిఎం పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జ్యోతిరావ్ పూలే ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలో సీఎం జగన్ నాయకత్వంలో వైసీపీ ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మునగపాక రూరల్ : వైసిపి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ తన క్యాంప్ కార్యాలయంలో మంగళవారం పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు ఆడారి గణపతి అచ్చం నాయుడు, మద్దాల వీరు నాయుడు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు. స్థానిక సచివాలయంలో సర్పంచ్ దిమ్మల అప్పారావు ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్యదర్శి పివిఎల్ఎన్ ఈశ్వరరావు, ఆళ్ల వీరునాయుడు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో...

అనకాపల్లి : కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా పూలే చిత్రపటానికి జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీ సమానత్వం, స్త్రీలకు విద్యతోపాటు అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన కృషి చేశారని చెప్పారు. కార్యక్రమంలో డిఆర్ఒ బి.దయానిధి, ఇన్చార్జి జిల్లా బీసీ సంక్షేమ అధికారి కే.సురేష్ కుమార్, ఏబిసిడబ్ల్యుఓలు జి నాగేశ్వరరావు పి.చాముండేశ్వరరావు, హెచ్‌డబ్ల్యుఓల సంఘ నాయకులు ఎస్. సత్యనారాయణ, పీకేవీ నారాయణరావు పాల్గొన్నారు.

ఎస్‌పి కార్యాలయంలో

అనకాపల్లి : ఎస్‌పి కార్యాలయంలో పూలే చిత్రపటానికి ఎస్పి మురళి కృష్ణ పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీలు బి.విజయభాస్కర్, పి.సత్యనారాయణరావు, డిటిసి డిఎస్పీ పి.శ్రీనివాసరావు, ఇన్స్పెక్టర్లు లక్ష్మణమూర్తి, చంద్రశేఖర్, అప్పలనాయుడు, పైడపు నాయుడు, ఎస్సైలు ప్రసాద్, వెంకన్న, రఘువర్మ, నాగ కార్తీక్, యమున, శిరీష, సురేంద్రకుమార్ పాల్గొన్నారు.

డివిఆర్ కార్యాలయంలో...

స్థానిక లక్ష్మీనారాయణ నగర్‌లోని డీవీఆర్ క్యాంపు కార్యాలయంలో పూలే చిత్రపటానికి వైసీపీ పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్ పూల మాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బిసి సంఘాల నాయకులు బంధం పైడిరాజు, మొల్లి రమణబాబు, చింతకాయల కొర్లయ్య, ఆళ్ళ ప్రవీణ్‌కుమార్, రేబాక ముధుబాబు, సిలపరశెట్టి బాబీ, కటారి దేముడు, మళ్ల రామచంద్రరావు, గుండ్రాళ్ల కన్నారావు, కోటిపల్లి శ్రీను, దాడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నంటౌన్:బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం పార్టీ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నియోజకవర్గ అభ్యర్థి బొట్టా నాగరాజు మాట్లాడుతూ, దేశంలో సాంఘిక అసమానతలకు వ్యతిరేకంగా పోరాటం చేసి అట్టడుగు వర్గాలకు అండగా నిలిచారాన్నారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ కన్వీనర్ కొల్లు గంగాధర, నాయకులు పేరియ్య, గొలుగొండ మండల నాయకులు అచ్చుబాబు, యూత్ నాయకులు జగదీష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నం టౌన్:పెద్దబొడ్డేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీబాయి, సీనియర్ ఉపాధ్యాయులు ప్రసాదుతో పూలేకు నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు యమ్.అప్పలరాజు, ఉపాధ్యాయులు వూడి అప్పారావు, అల్లు అప్పారావు, హరి రాజేశ్వరరావు, ఆదినారాయణ, ప్రసాదు, చలపతి, ప్రభాకర్, మారయ్య, బుల్లబ్బాయి పాల్గొన్నారు.

విశాఖ కలెక్టరేట్ : దేశానికి జ్యోతిరావు పూలే అందించిన సేవలు చిరస్మరణీయమని విశాఖ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున కొనియాడారు. హెరిటల్ గ్రీన్ పార్క్ కూడలి వద్ద గల పూలే విగ్రహానికి జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్‌తో కలిసి ఆయన పూలమాల వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ రామారావు, సమాచార శాఖ ఆర్‌జెడి వి.మణిరామ్, బిసి సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్.ప్రసాదరావు, బిసి సంక్షేమ శాఖ అధికారి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

నగరంలోని టిడిపి జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జీ, పార్టీ బిసి సెల్ అధ్యక్షులు తమ్మిన విజయ్ కుమార్, నాయకులు పాశర్ల ప్రసాద్, కోరాడ రాజబాబు, రాజమండ్రి నారాయణ పాల్గొన్నారు.

వేపగుంట : విశాఖ డిప్యూటీ మేయర్ జియ్యని శ్రీధర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ మేరకు పూలే వర్ధంతి సందర్భంగా 52వ వార్డు శాంతినగర్ జివిఎంసి డిప్యూటీ మేయర్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం మహాత్మా జ్యోతీరావు పూలే చిత్రపటానికి డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ స్థానిక వాసులు, పార్టీ నాయకులు కార్యకర్తలతో కలసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మార్కెటింగ్ కమిటీమాజీ చైర్మన్ బిఎస్.కృష్ణ , పాల్గొన్నారు.

మధురవాడ : ఎండాడలోని వైసిపి జిల్లాకార్యాలయంలో బిసి విభాగం జిల్లా అధ్యక్షులు మాన్యాల శ్రీను వాస్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పార్టీ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు, నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి , పార్టీ కార్యాలయం పర్యవేక్షులు రవి రెడ్డి నివాళులర్పించారు.కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్లు పేర్ల విజయచంద్ర, పిల్లా సుజాత సత్యనారాయణ పాల్గొన్నారు.

సీతమ్మధార :ఉత్తర నియోజకవర్గ వైసిపి కార్యాలయంలో సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతీరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అణగారిన వర్గాలకు సమాన హక్కుల కోసం పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతీరావు పూలే అని కెకె.రాజు కొనియాడారు. కార్యక్రమంలో డిప్యూటీ కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, కార్పొరేటర్లు కె.అనిల్‌కుమార్ రాజు, సారిపిల్లి గోవింద్, ఆళ్ల లీలావతి.శ్రీనివాసరావు, పి.ఉషశ్రీ, కెవిఎస్ శశికళ, వార్డు అధ్యక్షులు పైడి రమణ పాల్గొన్నారు.

ఉక్కునగరం : కూర్మన్నపాలెం విశాఖ స్టీల్ ప్లాంట్ ఆర్చ్ వద్ద జ్యోతిరావు పూలే విగ్రహానికి వైసిపి బిసి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్నేటి రమణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొని పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో 71వ వార్డు కార్పొరేటర్ రాజన్న రామారావు, ప్రగడ వేణుబాబు, కణితి శ్రీను, బొడ్డ గోవిందు, ఎం.దామోదర్, గంగులూరి రోజారాణి, జి వెంకటరమణారెడ్డి,కటికల కల్పన,ఉమాదేవి, వై మస్తానప్ప, కొమాటి శ్రీనివాసరావు, అప్పారావు,డి బ్రహ్మం,ఎస్ గణపతి, డి దానప్పలు పాల్గొన్నారు.

కొత్తకోటలో వైద్య శిబిరానికి హాజరైన వైద్యులు, సిబ్బంది

పలుచోట్ల వైద్యశిబిరాలు

ప్రజాశక్తి -కొత్తకోట:కొత్తకోటలోని అంబేద్కర్ కాలనీలో ధర్మవరం జోష్ మిషన్ క్లినిక్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. వైద్యులు భవాని ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో సుమారు 110 మంది రోగులకు జ్వరం, జలుబు, దగ్గు, బిపి, షుగర్, కీళ్ళు, వళ్ళు నొప్పులు లకు వైద్య సేవలు అందించారు. ఉచితంగా రక్త పరీక్షలు చేయడంతో పాటు మందులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పూడి దేవ, అంబేద్కర్ సంఘం సభ్యులు మల్లేటి రాజు, బి.బుల్లిబాబు, పూడి అప్పారావు, జోష్ మిషన్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

రావికమతం:ఫ్యామిలీ ఫిజిషన్ ఉచిత వైద్య శిబిరాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ దాసరి కుమారి వరహాలు, సచివాలయ కన్వీనర్ దాసరి వరాహాలు కోరారు. మండలంలో కవగుంట గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఫ్యామిలీ ఫిజీషియన్ ఉచిత వైద్య శిబిరానికి డాక్టర్ దుర్గాప్రసాద్ రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక స్తోమత లేనటువంటి నిరుపేదలందరికీ ప్రస్తుతం ఉచిత వైద్యం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఎంఎల్‌హెచ్‌పి కుమారి, ఏఎన్‌ఎం వరలక్ష్మి, ఆశ కార్యకర్త రాము, నూకరత్నం పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-రావికమతం:మండలంలోని కవగుంట పంచాయతీ శివారు బుడ్డిబంద గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణానికి సర్పంచ్ దాసరి సూర్యకుమారి, సచివాలయం కన్వీనర్ దాసరి వరహాలు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామంలోని రోడ్లు సరిగా లేకపోవడంతో ప్రజలు అసౌకర్యానికి గురయ్యేవారన్నారు. ఈ విషయాన్ని సర్పంచ్ స్థానిక శాసన సభ్యులు కరణం దర్మశ్రీ దృష్టికి తీసుకు వెళ్ళగా స్పందించిన ఆయన రూ.2 లక్షల నిధులు మంజూరు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భవాని, గృహ సారధులు రబ్బా వీరభద్రరాజు, గూల్ల సత్తిబాబు, రవి, లోవరాజు, అప్పారావు, నాయుడు బాబు పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్

తూర్పు కాపుగా నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:నర్సీపట్నంలో మంగళవారం విశాఖ ఉమ్మడి జిల్లా తూర్పు కాపు కుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎవి. రమణయ్య అధ్యక్షతన జిల్లా తూర్పు కాపు కుల సంక్షేమ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రమణయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కులగణనలో విశాఖ జిల్లాలో ఉన్న కాపులు తూర్పు కాపులందరూ ఇంటింటికి సర్వే కులగణనలో తూర్పు కాపుగా నమోదు చేసుకోవాలన్నారు. కాపు, బలిజ, తెలగ, ఒంటరిలో ఒసిలు కలరని, అనకాపల్లి, పాడేరు జిల్లాలో వారు అందరూ తూర్పు కాపులు ఒసి కాపులు ఎవరూ లేరన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ తూర్పు కాపు కుల సంక్షేమ గౌరవ అధ్యక్షులు అప్పారావు, జనరల్ సెక్రటరీ సన్యాసిరావు, ఉపాధ్యక్షులు క్కరి బాబ్జి, సుంకర కృష్ణారావు, అడపా శేషగిరి, వెలంశెట్టి శ్రీనివాసరావు, ఎస్.రాయవరం అధ్యక్షులు వెలగా అప్పారావు, గొలుగొండ అధ్యక్షులు పత్తి రమణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రమణయ్య

విద్యార్థులను ప్రశ్నలు అడుగుతున్న అప్పారావు

గుణాత్మక విద్య బోధించాలి

ప్రజాశక్తి -నక్కపల్లి:ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేసి విద్యార్థులకు గుణాత్మకమైన బోధనను అందించాలని యలమంచిలి ఉప విద్యాశాఖాధికారి పి.అప్పారావు తెలిపారు. మండలంలో మంగళవారం ఆయన స్థానిక బాలికోన్నత పాఠశాల, వేంపాడు ఉన్నత పాఠశాలతో పాటు పలు పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించారు.సమ్మేటివ్ పరీక్షలు నిర్వహిస్తున్న తీరు పరిశీలించారు. పదవ తరగతి విద్యార్థులను పలు ప్రశ్నలడిగి సమాధానాలను తెలుసుకున్నారు. నోట్స్ లను పరిశీలించారు. సమ్మేటివ్ పరీక్షల పేపర్లను ఏ రోజు కారోజే దిద్ది మార్కులను ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు. పిల్లల తల్లిదండ్రులకు సమాధాన పత్రాలను చూపించి ప్రగతిపై చర్చించాలని సూచించారు. అనంతరం స్థానిక బాలికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. రికార్డులను ఎప్పటికప్పుడు సిద్ధంగా ఉంచాలన్నారు. ఎనీమియా పిల్లల రికార్డులతో సిద్ధంగా ఉడాలని, టీచింగ్ నోట్స్, పాఠ్య ప్రణాళికలను, అభ్యసన సామగ్రితో బోధన చేయాలన్నారు. ఆయన వెంట ఎంఈఓ కె.నరేష్ ఉన్నారు.

శ్మశానవాటిక స్థలంపై వివాదం

ప్రజాశక్తి-యస్.రాయవరం:తమకు చెందిన శ్మశాన భూమి ఆక్రమించి వ్యవసాయం చేస్తున్నారంటూ దళితులు, మూడు తరాలుగా ఈ భూమి నమ్ముకుని ఉన్నామని రైతు మధ్య వివాదం చెలరేగింది. మండలం లోని గుర్రా జుపేట గ్రామంలో దళితులకు,

విచారణ చేపడుతున్న అధికారులు

యాదవ సామాజిక వర్గాలకు మధ్య గత కొంతకాలంగా వివాదం నడుస్తుంది. గ్రామానికి చెందిన కొమ్మి మర్రియ్య అను దళితుడు మతి చెందడంతో, మరొకసారి వివాదానికి ఆజ్యం పోసినట్లయింది. మంగళవారం ఉదయం మృతుని సమాధి కోసం ప్రభుత్వ భూమి ఆక్రమణలో ఉన్న గొంప వెంకన్న పాక పక్కనే గొయ్యి తవ్వేందుకు దళితులు ప్రయత్నించగా యాదవ వర్గం అడ్డుకుని పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్థానిక యస్ఐ ప్రసాదరావు వెళ్ళి ఘటనాస్థలిని పరిశీలించి రెవెన్యూ సిబ్బందిని రప్పించారు. స్థానిక తహశీల్దారు విజయ్ కుమార్, సర్వేయర్ మూర్తి తన సిబ్బందితో వచ్చి స్థల నిజనిర్ధారణ కావించారు. గొంప వెంకన్న ఉన్న పాక సర్వే నెంబరు 98లో ఒక ఎకరా అరవై సెంట్లు భూమి ప్రభుత్వానిదిగా గుర్తించి ఆక్రమణలో ఉన్న పాకను తొలగించారు. గోర్జ దారికి పడమర వైపు ఖాళీ స్థలంలో మాత్రమే దళితులు శ్మశానానికి వినియోగించుకోవాలని తహశీల్దారు విజయ్ కుమార్ స్పష్టం చేశారు. దీంతో వివాదం సద్దుమణిగింది.

ఆర్టిసి స్థలం ఆక్రమిస్తే చర్యలు

ప్రజాశక్తి-యస్.రాయవరం:మండల కేంద్రంలోని ఆర్టీసి బస్టాండ్ ఆక్రమించిన ఆక్రమణదారులను ఆర్టీసి అధికారులు హెచ్చరిం చారు. మంగళ వారం సాయంత్రం రాయ వరం లో ఆర్టీసి డిపిడిఓ పద్మావతి ఆర్టీసి బస్టాండ్ను పరిశీలించారు.

మాట్లాడుతున్న పద్మావతి

బస్టాండ్ను స్వప్రయోజ జనాలకు వినియోగిస్తున్న గ్రామస్థులను విచారించారు. తాత్కాలిక షెడ్లను వెంటనే తొలగించాలని సూచించారు. ఆర్టీసి టెండర్ల ద్వారా షాపులను పాడుకోవాలని సూచించారు. లేకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆమె వెంట అనకాపల్లి డిపో మేనేజర్ సుజాత, అసిస్టెంట్ మేనేజర్ రవిచంద్ర, ఆర్టీసి పోలీసు ఎస్ఐ త్రిమూర్తులు పాల్గొన్నారు.

తుది దశకు మినీ గోకులం షెడ్లపై విజిలెన్స్ విచారణ

ప్రజాశక్తి -కోటవురట్ల:నాటి ప్రభుత్వంలో నిర్మించిన మినీ గోకులం షెడ్ల విచారణ తుది దశకు చేరుకుందని పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ నర్సింహులు అన్నారు. మంగళవారం ఆయన మండలంలో బికె పల్లి గ్రామంలో అసిస్టెంట్ డైరెక్టర్ సింహాద్రిఅప్పడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని ఆకస్మికంగా సందర్శించారు. పాడిపశువులకు అందిస్తున్న చికిత్సల వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది నిరంతరం పశు వైద్యశాల అందుబాటులో ఉంటూ రైతులకు మెరుగైన సేవలు అందించాలన్నారు. అనంతరం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో చేపట్టిన మినీ గోకులం షెడ్ల నిర్మాణాలపై విజిలెన్స్ విచారణ వివరాలు తెలియజేశారు. 928 మినీ గోకులం నిర్మాణం చేపట్టగా విజిలెన్స్ అధికారులు 770 షెడ్లు నిర్మాణాలపై సమగ్ర విచారణ చేపట్టారని వీటిలో 588 షెడ్లకు సాయి బాలాజీ కన్స్ట్రక్షన్ ఎకౌంట్లో నగదు జమైనట్లు వెల్లడించారు. 76 షెడ్లకు గానూ 30 లక్షల 62 వేల అదనంగా నిధులు జమ చేశారని, డివిజన్ పరిధిలో రావికవతం, గొలుగొండ మండలాల్లో ఎటువంటి పనులు చేపట్టకుండా 20 మినీ గోకులం సుమారు 19 లక్షలు జమైనట్లు తెలిపారు. పాడి పశువులకు, లేక దూడలకు వ్యాధులు సోకకుండా ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడంతో పాటు రైతులకు నిరంతరం అందుబాటులో ఉండాలని సిబ్బందికి సూచించినట్లు తెలిపారు, రైతు భరోసా కేంద్రాల ద్వారా సిబ్బందిని అందుబాటులో ఉంచామని కోరారు. ఈ కార్యక్రమంలో మాడుగుల ఏడి చిట్టి నాయుడు, చోడవరం ఏడి చిన్నమనాయుడు, మండల పశు వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ నర్సింహులు

సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలి

ప్రజాశక్తి -నక్కపల్లి:సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ విభూషణరావు సూచించారు. మండలంలోని ఉద్దండపురంలో మంగళవారం సాయంత్రం సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. తెలియని వారి నుండి ఓటిపి, మెసేజ్, ఫోన్ వచ్చినప్పటికీ స్పందించ వద్దని సూచించారు. బ్యాంక్ ఖాతా, ఆధార్ నెంబర్ల వివరాలను గోప్యంగా ఉంచాలన్నారు. తెలియని వారు ఫోన్ చేస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ బ్యాంకు ఖాతా వివరాలు తెలియ జేయ కూడదన్నారు. రోడ్డుపై ప్రయాణం సాగించేటప్పుడు తప్పనిసరిగా నియమ నిబంధనలు పాటించాలని సూచించారు. రాంగ్ రూట్లలో డ్రైవింగ్ చేయకూడదని ,అతివేగంగాను, ఫోను లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదన్నారు. వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణాలు సాగించొద్దన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేశ్వరరావు, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ విభూషణరావు

ఆరోగ్య సూత్రాలపై అవగాహన

ప్రజాశక్తి-హుకుంపేట:మండలంలోని బూరువలస గ్రామంలో ఆరోగ్య సూత్రాలపై విద్యార్థులకు మంగళవారం స్ఫూర్తి సేవ సాధన ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. సేవ భారత్ కోఆర్డినేటర్ వివి శ్యాంపాల్, ఆనందులు మాట్లాడుతూ, విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. చదువుతో పాటు ఆరోగ్యం కూడా కాపాడుకోవాలని సూచించారు. అనంతరం 10 రకాల కిచెన్ గార్డెన్కు సంబంధించిన కూర గాయల విత్తనాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి సేవ సాధన సభ్యులు కొండబాబు, ప్రకాష్, ప్రసాద్, దేవి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారున్ని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి -యస్.రాయవరం: త్వరలో జరిగే జాతీయ స్థాయి ఫుట్ బాల్ పోటీలకు అండర్ 14 విభాగంలో విద్యార్థిని ఎంపికైనట్లు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామోపాధ్యాయుడు కె.శ్రీనువాసరావు తెలిపారు. మంగళవారం ఆయన తెలిపిన సమాచారం మేరకు.. ఈ నెల 21 నుండి 23 వరకు స్కూలు గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ 14 బాలబాలికల విభాగంలో జివియంసి భీమునిపట్నం మున్సిపల్ గ్రౌండ్లో రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీలు జరిగాయన్నారు. బాలికల విభాగంలో యస్.రాయవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని తూము వెంకట నాగదుర్గ జాతీయస్థాయి పోటీలకు ఎంపిక అయ్యిందన్నారు.విద్యార్థిని ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ అభినందనలు తెలిపారు.

వైసిపి పాలనలో ఇంటింటికీ లబ్ధి

నక్కపల్లిలో ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు

గొలుగొండ మండలంలో మాట్లాడుతున్న జెడ్పిటిసి గిరిబాబు

ప్రజాశక్తి-నక్కపల్లి:ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి పాలనలో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందని వైసిపి పార్టీ మండల శాఖ అధ్యక్షులు శీరం నరసింహమూర్తి అన్నారు. మండలంలోని బంగారమ్మపేటలో మంగళవారం ఏపీకు జగనే సీఎం ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సచివాలయం వద్ద పథకాలకు సంబంధించిన ఫ్లెక్సీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నరసింహమూర్తి మాట్లాడుతూ, ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో అనేక విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు కాసులమ్మ, సర్పంచ్, నక్కపల్లి పిఎసిఎస్ పర్సన్ ఇన్చార్జ్ ఎలమంచిలి తాతబాబు, పార్టీ నాయకులు లోడగల రావు, సూరకాసుల గోవింద్, బాబూరావు పాల్గొన్నారు.

గొలుగొండ:రాష్ట్ర ప్రజల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా సీఎం జగన్ పాలన అందిస్తున్నారని జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు కొనియాడారు. మండలంలోని గుండుపాల గ్రామంలో ఏపికి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ ప్రతీ గడపలో ఏదో ఒక సంక్షేమ పథకం అందు తుందన్నారు. ఎంపిపి గజ్జలపు మణికుమారి, వైసిపి మండల పార్టీ అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ, వైస్ ఎంపిపి సుర్ల ఆదినారాయణ, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

కోటవురట్ల: మండలంలో బికెపల్లి గ్రామంలో స్థానిక ఎంపిటిసి ఆధ్వర్యంలో జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాల బోర్డు ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో మండల వైసిపి అధ్యక్షులు ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణ రాజు, వైస్ ఎంపీపీ దత్తుడు రాజు, వైసిపి సీనియర్ నాయకులు బాబులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉక్కునగరం : జివిఎంసి 87వ వార్డు గణేష్నగర్ -2 సచివాలయంలో ఏపికి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొని వైసిపి జెండాను ఎగరేశారు. నిర్వహించారు. నాలుగేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలతో కూడిన బోర్డును ఆవిష్కరించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెసిఎస్ క్లస్టర్ ఇంచార్జ్ వాడపల్లి రామచంద్రరాజు, బొడ్డ గోవింద్, ప్రగడ వెణుబాబు, కోమటి రమాదేవి, శీరపు పాపారావు, వడ్లపూడి ఈశ్వరరావు, కోనేటి పారిపొల్లి, జెర్రిపోతుల ఈశ్వరావు, శంగవరపు బ్రాహ్మిణి, దుగ్గపు దానప్పలు, ఆడారి శ్రీను, బోండా గోవిందరాజు, దాక కృష్ణ, ప్రగడ శ్రీనివాస్,ప్రగడ గోవిందరాజులు, కణితి నగేష్, చెకూరి హరీష్ వర్మ, పసుపులేటి రంగారావు,బొడ్డు సుమంత్, క్రరీ అంజి, కాండ్రేగుల మనోహర్ పాల్గొన్నారు.

సీతమ్మధార : జివిఎంసి 46వ వార్డు, మధుసూదన్ నగర్లో .డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ ఆధ్వర్యంలో కంచరపాలెం రామాలయం వద్ద 55వ వార్డు కార్పొరేటర్ కె.వి.యన్ శశికళ ఆధ్వర్యంలో ఏపికి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజు పాల్గొన్నారు. పార్టీ జెండాలను ఆవిష్కరించారు. అభివృద్ధి సంక్షేమ పథకాలతో ఏర్పాటు చేసిన బోర్డులను ప్రారంభించారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, కృష్ణారావు, కె.పి రత్నాకర్, పద్మావతి, అమర్ రెడ్డి,వసంతల అప్పారావు, చిరంజీవి, కె.చిన్న, ఎన్.క్రిష్ణ, అప్పారావు, యస్.రామారావు, బాల, లావణ్య, కె.రామారావు, కె.ఈశ్వరరావు పాల్గొన్నారు.

ఆరిలోవ : 13వ వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత ఆధ్వర్యంలో మంగళవారం ఆరిలోవ కాలనీ, పాండురంగాపురంలో ఏపికి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి పనుల వివరాలతో కూడిన బోర్డును ప్రారంభించి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కెల్ల సత్యనారాయణ, శిరీషా, పిల్లి వీర్రాజు, బేతా దుర్గారావు, వెంకట రెడ్డి పాల్గొన్నారు.